సూర్య
17 వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 17 జూన్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 198
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, జ్యేష్ఠ మాసం శుద్ధ. ఏకాదశి తె.4.29, చిత్త మ.12.35, వర్జ్యం రా.6.40 నుంచి 8.24 వరకు
రాహుకాలం ఉ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం మ.12.26 నుంచి 1.18 వరకు తిరిగి 3.55 వరకు

## రుషికొండ రహస్యం
# బట్టబయలు


2 లో

- గాలి జనార్ధనరెడ్డిని తలపిస్తున్న ఫర్నిచర్!
- కూటమి నేతలతో కలిసి భవనాల్లో కలియ తిరిగిన భీమిలి ఎమ్మెల్యే గంటా
- అవన్నీ ప్రభుత్వ భవనాలేనంటున్న వైసిపీ

## కశ్మీర్‌లో మళ్లీ బుసలు కొడుతున్న
# ఉగ్ర భూతం



6 లో


- టెర్రరిస్టును ఎగదోస్తోన్న దాయాది
- టెర్రరిజంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక భేటీ!


6 లో

### ఎలాన్ మస్క్ వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ!

- ఈవిఎంలు పరిశీలించేందుకు అనుమతి లేదని వ్యాఖ్యలు
- ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై తీవ్ర ఆందోళనలున్నాయి

### శ్రీలంక-భారత్ ప్రతిపాదిత రోడ్డు మార్గం


6 లో

- భూ అనుసంధానం సాధ్యాసాధ్యాలపై తుది దశకు అధ్యయనం
- శ్రీలంక దేశ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రకటన

### స్థిరంగా బంగారం, వెండి ధరలు

- బంగారం 22 క్యారెట్ల ధర రూ. 66,500
- 24 క్యారెట్ల ధర రూ.72,550 వద్ద కొనసాగుతుంది
- కిలో వెండి ధర రూ. 95,600 వద్ద ఉంది


6 లో

సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

## నీట్ ఎగ్జామ్ అవకతవకలపై
# మోడీ స్పందించాలి


7 లో

- మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలి
- బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఒకే సెంటర్లో పెద్దమొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యం?
- తెరవెనుక బీజేపీ పెద్దలు ఉన్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### నేడు ఏపి సీఎం చంద్రబాబు
## పోలవరం ప్రాజెక్ట్ సందర్శన


2 లో

- ఉదయం 11.45 గంటలకు పోలవరానికి చంద్రబాబు
- మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 వరకు పోలవరం సమీక్ష
- సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రి సమీక్ష
- త్వరలో ప్రాజెక్టు పూర్తవుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామి

### అంతా ఇంతే!




మనం ఓడిపోలేదు, ఈ రోజు మనం త్యాగం చేశామని చెబుదాం

### రెండో రోజూ మంత్రి నారా లోకేష్
## ప్రజాదర్బార్..


2 లో

- లోకేష్ను కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు
- త్వరగా సమస్యల పరిష్కారించాలని అధికారులకు లోకేష్ ఆదేశం

### రెండున్నారేళ్లలో రాజధాని
## అమరావతి పూర్తి చేస్తాం


2 లో

- రెండున్నారేళ్లలో రాజధాని అమరావతి పూర్తి చేస్తాం...
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- వెలగపూడిలోని సచివాలయంలో మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారాయణ
- మినిస్టర్ నారాయణను అభినందించిన టీడీపీ శ్రేణులు, రైతులు, జేపీసీ నేతలు

### వైసీసీ హయాంలో
## భారీ కుంభకోణం


2 లో

పౌర సరఫరా శాఖలో భారీ కుంభకోణం బయటపడింది. వైసీపీ పాలనలో అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకోవడంతో 5 ఏళ్ల కాలంలో చేసిన అక్రమాలుఒక్కొక్కటి బయటపడుతున్నాయి.

- పౌరసరఫరా శాఖలో రూ.200కోట్ల దోపిడి
- నిల్వగోదాములను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్
- ప్యాకెట్ నిర్దేశిత పరిమాణం కంటే తూకం తక్కువగా ఉన్నట్టు బట్టబయలు
- రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ ఆపి, సరఫరాదారు, అధికారుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు

సూర్య
విజయవాడ
సోమవారం
17 జూన్ 2024




## 19న ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేబినెట్ మంత్రులు ఒక్కొక్కరుగా బాధ్యతలు స్వీకరించారు. కానీ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎప్పుడు బాధ్యతలు స్వీకరిస్తారు అని హాట్ టాపిక్ అవుతోంది. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్, జనసేన అభిమానులకు శుభవార్త వచ్చింది. జూన్ 19వ తేదీన బుధవారం నాడు పవన్ కళ్యాణ్ మంత్రిగా పదవి బాధ్యతలను స్వీకరించనున్నారు. ఏపీ కేబినెట్లో డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలను పవన్ కళ్యాణ్‌కి కేటాయించడం తెలిసిందే. తన ఆలోచనలకు, జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్న శాఖలను తీసుకున్నామని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ ప్రకటన సైతం విడుదల చేశారు.



## ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు యాదవ్ను నియమించారు. ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు అధికారికంగా ప్రకటించారు. ఏపీ టీడీపీకి అధ్యక్షుడిగా తనను ప్రకటించడంతో పల్లా శ్రీనివాసరావు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేసిన పల్లా శ్రీనివాసరావు యాదవ్ నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీని నడిపించడంలో అద్భుత పనితీరు కనబరిచిన పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి అచ్చెన్నాయుడు ఎనలేని కృషి చేశారని చంద్రబాబు పేర్కొన్నారు.



# రుషికొండ రహస్యం బట్టబయలు

● గాలి జనార్ధనరెడ్డిని తలపిస్తున్న ఫర్నిచర్! ● కూటమి నేతలతో కలిసి భవనాల్లో కలియ తిరిగిన భీమిలి ఎమ్మెల్యే గంటా ● అవన్నీ ప్రభుత్వ భవనాలేనంటున్న వైసిపీ



విశాఖపట్నం ... కొంతకాలంగా తరచూ వార్తల్లో ఉంటున్న విశాఖ రుషికొండ ప్యాలెస్ రహస్యాన్ని భీమిలి కొత్త ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం బట్టబయలు చేశారు. గతంలో బళ్ళారిలో పారిశ్రామికవేత్త గాలి జనార్ధనరెడ్డి నిర్మించుకున్న భవనంలోని ఫర్నిచర్ స్థాయిలో ఉన్న రుషికొండ ప్యాలెస్ ఫర్నిచర్ను చూసి మీడియాతో సహా అందరూ ముక్కున వేలు వేసుకున్నారు.

రుషికొండ వివాదాల కొండ అన్న పేరు మోస్తోంది. ఎందుకంటే ఎప్పుడు ఈ పేరు వినిపించినా అది వివాదమే అయి ఉండటం. ఈ కొండను జగన్ తొలిచేసి పెద్ద రాజమహాల్ లాంటి ప్యాలెస్ కట్టుకున్నారని టీడీపీ వాళ్లు ఎప్పటి నుంచో ఆరోపణలు చేస్తున్నారు. కానీ తాము అలా ఏం చేయలేదని, రిషికొండపై నిర్మించినవన్నీ అధికారిక భవనాలే అని వైసీపీ బదులు కూడా ఇచ్చింది. కానీ ఈ వ్యవహారం ఇప్పటికి కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రావడంతోనే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.. రుషికొండలో పర్యటించారు. ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించిన ఫొటోలు వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

**స్పందించిన వైసీపీ**

గంటా శ్రీనివాసరావు పర్యటన సందర్భంగా రుషి కొండ భవనాలపై వెల్లువెత్తుతున్న ఆరోపణలపై వైసీపీ స్పందించింది. అవన్నీ ప్రభుత్వ భవనాలే అని క్లారిటీ ఇచ్చింది. అవేమీ ప్రైవేటు ఆస్తులు కావు. అవి ఎవరి సొంతంకూడా కాదు. విశాఖపట్నానికి గత ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ భవనాలను నిర్మించారు. వాటిని ఎలా వినియోగించుకోవాలన్నది ప్రభుత్వం ఇష్టం. అలాంటి ప్రభుత్వ భవనాల్లోకి వెళ్లి ఫొటోలు తీయించి, వాటికి వక్రీకరణలకు జోడించి బురదజల్లాలని ప్రయత్నించడం వెనుక ఉద్దేశాలేంటో ప్రజలు గమనిస్తున్నారు. 1995 నుంచి కూడా విశాఖపట్నం ఆర్థిక రాజధాని అని చంద్రబాబు ఊదరగొడుతూనే ఉన్నాడు. ఇప్పటికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యాడు. విశాఖ నగరానికి ఒక ప్రధానమంత్రి వచ్చినా, ఒక రాష్ట్రపతి వచ్చినా, ముఖ్యమంత్రి వెళ్లినా, గవర్నర్లాంటి వ్యక్తులు వెళ్లినా వారికి ఆతిథ్యం ఇవ్వడానికి సరైన భవనమే లేదన్న విషయాన్ని గుర్తించండి. రుషికొండ రిసార్ట్స్ భవనాల్లోకి వెళ్లి ఫొటోలు తీసి, పైత్యం ప్రదర్శించడంవల్ల మీకు మానసిక తృప్తి కలుగుతుందేమోగాని, విశాఖపట్నం ప్రజలకు మేలు జరగదు! అని ఎక్స్(ట్వీట్) పెట్టింది.

**ఇది కబ్జా కాదు**

రుషికొండ విషయంలో వచ్చిన అన్ని ఆరోపణలను వైసీపీ ఎప్పటికప్పుడు కొట్టిపారేస్తూనే వచ్చింది. ఈ భవనాలు అధికారికంగానే నిర్మించామని, విశాఖ అభివృద్ధిలో భాగంగా ఈ నిర్మాణాలు చేశామని వైసీపీ చెప్పుకొచ్చింది. అంతేకాకుడా అప్పట్లో సీఎంఓ కార్యాలయం సహా మరికొన్ని ఇతర ఆఫీసులను కూడా రుషికొండకు తరలిస్తారని కూడా అప్పట్లో ప్రచారం జరిగింది. ఇటీవల ఎన్నికల ప్రచార సమయంలో రెండో సారి గెలిచి సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం తర్వాత రుషి కొండపై భవనాల వినియోగం గురించి ఒక నిర్ణయం తీసుకుంటామని వైసీపీ నేతలు వెల్లడించారు. కానీ రుషి కొండ వివాదం ఇప్పటికీ హాట్ టాపిక్గానే కొనసాగుతుంది.

అంతా పరిశీలించిన ఎమ్మెల్యే

ఇప్పుడు అధికారం మారడంతో కొత్తగా గెలిచిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.. కొండపై నిర్మించిన భవనాలను కలియతిరిగారు. తన అనుచరులు, మీడియాతో కలిసి భవనం మొత్తాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే ఈ భవనాలకు అనుమతులు ఉన్నాయా? లేదా? అన్న విషయాలపై కూడా గంటా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ భవనానికి సంబంధించి ఫొటోలు, వీడియోలు చూసిన వారంతా మహారాజు ప్యాలెస్కు ఈ భవనం ఏమాత్రం తీసిపోవదని కామెంట్లు పెడుతున్నారు.

**రేకెత్తుతున్న అనుమానాలు..**

ఒక్కసారిగా భీమిలి ఎమ్మెల్యే గంటా.. రుషికొండపై జరిగిన నిర్మాణాలను పరిశీలించడం, ఆయనతో పాటు కూటమి నేతలు పలువురు పాల్గొనడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పుడు వారు వీటిని పరిశీలించి ఏం చేస్తారు? ఉంచుతారా? తొలగిస్తారా? ఉంచితే ఈ భవనాలను కూటమి ప్రభుత్వం ఎలా వినియోగించుకుంటుంది? లేదంటే ఏదైనా ప్రవేట్ హోటల్స్ వారికి లీజ్కు ఇచ్చే యోజనలో నేతలు ఉన్నారా? అన్న అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి.

ఏది ఏమైనా ప్రస్తుతం ఈ రుషికొండపై కట్టిన భవనాల భవితవ్యం ఏంటి అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.



## నేడు ఏపి సీఎం చంద్రబాబు

# పోలవరం ప్రాజెక్ట్ సందర్శన



ఏలూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు (సోమవారం) పోలవరం పర్యటన ఖరారైంది. రేపు ఉదయం 11.45 గంటలకు పోలవరానికి చంద్రబాబు రానున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 వరకు పోలవరం ప్రాజెక్టులో వివిధ భాగాలను సీఎం సందర్శించనున్నారు. మధ్యాహ్నం 2.05 గంటల నుంచి 3.05 గంటల వరకు అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీలతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3.10 గంటలకు మీడియా సమావేశం ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలవరం నుంచి ఉండవల్లికి చంద్రబాబు బయలుదేరనున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై అధికారులను మంత్రి రామానాయుడు ఆరా తీశారు.

ఈ సందర్భంగా ప్రాజెక్టు ఎస్ఈ నరసింహమూర్తి మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. శనివారం పోలవరం ప్రాజెక్టు అతిథి గృహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టులో స్పిల్వే, ఎగువ, దిగువ కాఫర్ డ్యాం గ్యాప్ 3 పనులు పూర్తయ్యాయని, గ్యాప్ 1, 2 ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం పనులు పూర్తి చేయాల్సి ఉందన్నా రు. డయాఫ్రం వాల్ దెబ్బతినడంతో నూతనంగా నిర్మించాల్సి ఉందని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. డిజైన్స్ ఆమోదం కాగానే డయాఫ్రం వాల్ నిర్మించాల్సి ఉంటుందని తెలిపారు. గ్రౌండ్ ఇంప్రూవ్ మెంట్, వైబ్రో కాంపాక్షన్ పనులు, అనంతరం ఎంబాక్మెంట్ పనులు, మెయిన్ డ్యాం పనులు చేస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి కేంద్ర సహకారం కూడా ఉండటంతో త్వరలో ప్రాజెక్టు పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రెండున్నారేళ్లలో రాజధాని

# అమరావతి పూర్తి చేస్తాం

● రెండున్నారేళ్లలో రాజధాని అమరావతి పూర్తి చేస్తాం... ● రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ● వెలగపూడిలోని సచివాలయంలో మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారాయణ ● మినిస్టర్ నారాయణను అభినందించిన టీడీపీ శ్రేణులు, రైతులు, జేఏసీ నేతలు



అమరావతి, : రాజధాని నిర్మాణంలో మొదటి దశను రానున్న రెండున్నర ఏళ్లలో పూర్తి చేస్తామని... పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతి నిర్మాణం జరుగుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.. ఆదివారం అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖామంత్రిగా డాక్టర్ పొంగూరు నారాయణ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సచివాలయానికి చేరుకున్న నారాయణకు అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు, జేఏసీ నేతలు పుష్పగుచ్ఛాలు అందచేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిపై న్యాయస్థానాల్లో వున్న చిక్కులను తొలగించి న్యాయం చేస్తామన్నారు. అధికారులతో చర్చించి పనులు స్టేటస్ తెలుసుకొని ప్రారంభిస్తామన్నారు. టాప్ – 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి , పలువురు టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# రెండో రోజూ మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్..

● లోకేష్ను కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు ● త్వరగా సమస్యల పరిష్కారించాలని అధికారులకు లోకేష్ ఆదేశం



మంగళగిరి : ఏపీ మంత్రి నారా లోకేశ్ తనను గెలిపించిన మంగళగిరి ప్రజలకు మంచి చేసేందుకు రంగంలోకి దిగారు. శనివారం మంగళగిరి ఎమ్మెల్యేగా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ప్రజా దర్బార్ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు మంత్రి నారా లోకేష్. శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి.. రెండో రోజూ ఆదివారం కూడా ప్రజా దర్బార్ను మంత్రి నారా లోకేష్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ను కలిసి ప్రజలు సమస్యలను విన్నవించుకున్నారు. డీఎస్సీ–2008, జీవో నెం.39 ప్రకారం ఎంటీఎస్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 2,193 మందిని రెగ్యులర్ చేయాలని లోకేష్ను ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ కోరింది. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ సక్రమంగా చెల్లించనందున తన పాలిటెక్నిక్ సర్టిఫికెట్లను నూజివీడు కాలేజీ నుంచి ఇప్పించాలని జగదీష్ అనే విద్యార్థి కోరారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పని చేస్తున్న బోధనేతర సిబ్బంది సేవలను 62 ఏళ్ల వరకు కొనసాగించాలని సిబ్బంది కోరారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజల తమ దృష్టికి తెచ్చే సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. మంగళగిరి ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజా దర్బార్ను నిర్వహించాలని మంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. స్థానికేతర కార్యక్రమాలకు వెళ్లినవుడు మినహా ఉండవల్లిలో ఉన్నవుడు.. ప్రతిరోజూ ఉదయం నారా లోకేష్ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. ఓవైవు మంత్రిగా మరోవైవు మంగళగిరి ఎమ్మెల్యేగా అందరికీ న్యాయం చేసే విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారు.

# వైసీపీ హయాంలో భారీ కుంభకోణం..

● పౌరసరఫరా శాఖలో రూ.200కోట్ల దోపిడి ● నిల్వగోదాములను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ ● ప్యాకెట్ నిర్దేశిత పరిమాణం కంటే తూకం తక్కువగా ఉన్నట్టు బట్టబయలు ● రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ ఆపి, సరఫరాదారు, అధికారుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు

తెనాలి : పౌర సరఫరా శాఖలో భారీ కుంభకోణం బయటపడింది. వైసీపీ పాలనలో అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకోవడంతో 5 ఏళ్ల కాలంలో చేసిన అక్రమాలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ముఖ్యంగా పేద ప్రజలకు సరఫరా చేసే రేషన్, అంగర్ వాడీ కేంద్రాల్లో అవినీతి బట్టబయలైంది. పేదలకు ఇచ్చే పంచదార, అంగన్ వాడీలకు అందించే కందిపప్పు, నూనె తదితర ప్యాకెట్లలో సుమారు 50 నుంచి 100 గ్రాములు తక్కువగా ఉండడం గమనార్హం.

**పలు చోట్ల తనిఖీలు**

మంగళగిరితోపాటు తెనాలి తదితర ప్రాంతాల్లో నిల్వగోదాములను ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి తనిఖీ చేశారు. ఇందులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ప్రతీ ప్యాకెట్ నిర్దేశిత పరిమాణం కంటే తూకం తక్కువగా ఉన్నట్లు బయటపడింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కందిపప్పు, పంచదార, నూనె తదితర ప్యాకెట్ల పంపిణీ నిలిపివేయాలని మంత్రి ఆదేశించారు.

**వారం రోజుల్లో నివేదిక..**

రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఇది భారీ కుంభకోణమన్నారు. పౌరసరఫరాల శాఖను ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. ఒక్కో ప్యాకట్లలో 50 నుంచి 100 గ్రాముల బరువు తక్కువ ఉన్నప్పటికీ అధికారులు పెద్ద విషయం కాదన్నట్లే వ్యవహరించడం గమనార్హం. ఇలా ప్రతి చోట తనిఖీ చేయగా.. అంతటా ఇలానే ఉందని వెల్లడైంది.

**రూ.200 కోట్లకుపైగా దోపిడీ**

అంగన్ వాడీ, వసతి గృహాలకు సరఫరా చేసే నిత్యావసరాల సరఫరాలోనూ దోపిడీ జరుగుతోంది. తూకంలోనే కాదు ధరల్లోనూ వ్యత్యాసం ఉంటోంది. అధికారుల సహాయంతో వైసీపీ పాలనలో గత ఐదేళ్లుగా ఇష్టారాజ్యంగా సాగుతోంది. పామోలిన్, కందిపప్పు సరఫరాల్లోనే ఏకంగా రూ.200 కోట్లకుపైగా దోపిడీ జరిగిందని వెల్లడైంది. డీలర్లకు సరఫరా చేసే బియ్యం బస్తాల్లోనూ సుమారు 5 నుంచి 8 కిలోల వరకు తూకం తక్కువగా ఉంటోందన్నారు. ఇలా ఐదేళ్లలో పౌరసరఫరా శాఖలో కోట్లల్లో కుంభకోణం చేసినట్లు తెలుస్తోంది. దాదావు ఐదేళ్లలో సంస్థ అప్పులు రూ.40వేల కోట్లకు చేరాయి.



# వార్డు వలంటీర్ల సమరశంఖం అమరావతి

సింహపురి వార్డు సచివాలయ వలంటీర్లు వైఎస్ఆర్ సీపీ నేతలపై సమరశంఖం పూరించారు. మభ్యపెట్టి, ఒత్తిడి తెచ్చి ఉద్యోగాలకు రాజీనామాలు చేయించిన నేతలపై ఫిర్యాదు చేశారు.

ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ సీపీ నేతల మాటలు విని కొందరు, ఒత్తిళ్లు భరించలేక రాజీనామాలు చేసి, త్రిశంకుస్వర్గంలో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీ వార్డు, డివిజన్ వలంటీర్లు తిరగబడ్డారు. తమను నమ్మించి, ఒత్తిడి చేసి, రాజీనామాలు చేయించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంకొన్ని చోట్ల తమను మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వినతులు సమర్పిస్తున్నారు. ఎవరి మాటలు వినకుండా, స్వతంత్రంగా వ్యవహరించిన వలంటీర్లు ప్రతినెలా వేతనాలు తీసుకుంటున్నారు.

**సింహపురి యువతుల ఫిర్యాదు**

ఎన్నికలకు ముందు మీటింగ్ ఉందని మమ్మలిని రమ్మన్నారు. అక్కడికి వెళ్లిన తరువాత వలంటీర్ పదవికి రాజీనామా చేయమని ఒత్తిడి తెచ్చారు అని నెల్లూరు నగరం వేదాయపాళెం ప్రాంత వలంటీర్లు కే. రాధా, అంబవరవు రాజశ్రీ,, పి. వరలక్ష్మి, ఎం. చెన్నయ్య, షేక్ షర్మిళ, సుప్రియ తెలిపారు. నాయకుల ఒత్తిడి భరించలేక రాజీనామా చేశాం. అని నెల్లూరు నగరం 21 డివిజన్ వలంటీర్లు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ గౌరి, వైఎస్ఆర్ సీపీ నాయకుడు మొయిళ్ల సురేష్ రెడ్డి తమను ఒత్తిడి చేశారని ఆరోపిస్తూ రాజీనామా చేసిన కే. రాధ నెల్లూరు ఐదో టౌన్ సీఐ వెంకటనారాయణకు ఫిర్యాదు చేశారు. తమను మళ్లీ వలంటీర్ సేవల్లోకి తీసుకోవాలని వారంతా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఫిర్యాదుల పరంపర ఇంకా కొనసాగే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి.

ఈ వ్యవహారంపై నెల్లూరు–5 ఐదో పట్టణ సీఐ (వేదాయపాళెం) వెంకటనారాయణ ఫెడరల్ ప్రతినిధితో మాట్లాడారు. దీనిపై ఖచ్చితంగా కేసు నమోదు చేస్తాం అన్నారు. ఇది నాన్ కాగ్నిజబుల్ కేసు. కోర్టు అనుమతి తీసుకుని ఖచ్చితంగా ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. కే. రాధాతో పాటు 12 మంది సంతకాలు చేసి, ఫిర్యాదు ఇచ్చారని సీఐ వెంకటనారాయణ వివరించారు. ఇదిలా వుండగా..

**సచివాలయ వ్యవస్థలో సంస్కరణలు**

కూటిమి ప్రభుత్వం ఏర్పడగానే... శాఖలు కేటాయించకముందు నిమ్మల రామానాయుడు రాష్ట్రంలో వలంటీర్ల వ్యవస్థ రద్దు చేయలేదు. వలంటీర్లు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం తీసుకుంటున్నారు. త్వరలోనే ఈ వ్యవస్థపై సమీక్షించి, వారిని ప్రజాసేవ కోసం వినియోగించుకుంటాం అని చెప్పిన మాట వారికి వెయ్యేనుగుల బలం ఇచ్చింది. దీంతో పట్టణ ప్రాంతాల్లో గత నెలలో రాజీనామాలు చేసిన వలంటీర్లలో ఆశలు చిగురించాయి. విధివిధానాలు ఖరారు చేయాల్సి ఉందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. కాగా, రాష్ట్రంలో కొలువైన టీడీపీ ప్రభుత్వం గ్రామ, పట్టణ వార్డు సచివాలయ వ్యవస్థలో మార్పులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. గ్రామ స్థాయి సచివాలయంలో ఐదుగురు వలంటీర్లను మాత్రమే నియమించడానికి ప్రభుత్వం సమాలోచనలు సాగిస్తున్నట్లు ఓ అధికారి ద్వారా తెలిసింది. వారందరినీ ఎంపీడీవో కార్యాలయంతో అనుసంధానం చేయడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో కీలకంగా వ్యవహరించే వలంటీర్ల విద్యార్హత డిగ్రీగా నిర్ణయించనున్నట్లు తెలిసింది.

**వైఎస్. జగన్ మానసపుత్రిక**

వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి తన మానసపుత్రికగా రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను 2019 ఆగష్టు రెండున 15 వేల గ్రామ వార్డు, పట్టణ డివిజన్ సచివాలయాల వ్యవస్థను అమలులోకి తెచ్చింది. గాంధీజయంతి నాడు కాకనాడ జిల్లా కురుపాంలో లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సచివాలయాల్లో పట్టణ ప్రాంతాల్లో 70,888 మంది, గ్రామీణ ప్రాంతాల్లో 51,718 మంది వలంటీర్లను నియమించారు. గత రెండు నెలల కిందటి నాటి వరకు 19,170 ఖాళీలు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.

# ఏపీ ప్రభుత్వ అధికారుల ఏరివేత షురూ

అమరావతి : మార్పు.. యస్.. ఏపీలో చాలా మార్పులు.. ప్రభుత్వం మారింది.. సీఎం మారారు.. పాలన తీరు మారింది.. పాలించే విధానం మారింది. ఇప్పుడు పాలన వ్యవస్థలో కూడా మార్పులు మొదలయ్యాయి. సమర్థత అనే ఏకైక అర్హతతో ఇప్పుడు చాలా మార్పులు మనకు కనిపించబోతున్నాయి. ఇంతకీ ఏపీ అడ్మినిస్ట్రేషన్లో జరుగుతున్న.. జరగబోయే మార్పులు ఏంటి? చంద్రబాబు ఎలాంటి విషయాలపై ఫోకస్ చేస్తున్నారు? నారా చంద్రబాబు నాయుడు.. నవ్యాంధ్ర నూతన సీఎం.. ఆయన పాలన కూడా చాలా నూతనంగా ఉండబోతుందని చెప్పకనే చెబుతున్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మొదట ఐదు హామీల అమలుపై ఫోకస్ చేశారు. వాటికి సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. ఆయన ఎంత వేగంగా సంతకాలు చేశారో.. ఉన్నతాధికారులు కూడా అంతేవేగంగా పనిచేయాలని ఆదేశాలు వెళ్లిపోయాయి. సో.. పాలనలో తన మార్క్ చూపించడం మొద సీఎంగా ప్రమాణస్వీకారం తర్వాత చంద్రబాబు తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు. అక్కడే ప్రకటించారు.. పాలన.. ప్రక్షాళన మొదలు పెడతానని చెప్పినట్టుగానే అక్కడి నుంచే ఆయన ప్రక్షాళన మొదలైంది. మొదట తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ఉన్న ధర్మారెడ్డిని తప్పించేశారు. ఆయన స్థానంలో శ్యామలరావును నియమించేశారు. సో.. తాను ఏదైతే చెప్పారో.. దానిని చేసి చూపించారు. మరి అక్కడితో ఆగిందా ఆయన ప్రక్షాళన.. లేదు.. ఒక్క టీటీడీ మాత్రమే కాదు. రాష్ట్రప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలపై ఫోకస్ చేశారు. మార్పు అన్ని విభాగాల్లో జరిగే విధంగా సీఎం కసరత్తు మొదలు పెట్టారు. ఐఏఎస్, ఐపీఎస్లతో జరిగిన భేటీలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు.గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన వారు సరైన విధానాలు పాటించలేదు. చట్టాన్ని మీరి తమ అధికారాలను ఉపయోగించారు. అప్పటి పాలకుల అడుగులకు మడుగులొత్తారు. ఇవీ ఆయన చేసిన వ్యాఖ్యలు.. మరి చంద్రబాబు సీఎం.. ఆయన వ్యాఖ్యలు చేసి ఊరుకోరు కదా.. ఇప్పుడు అన్ని విభాగాల్లో మార్పులు, చేర్పులకు కసరత్తు ప్రారంభించారు. సీఎంవో, సీఎస్, డీజీపీలతో భేటీ అయ్యారు. వైసీపీతో అంటకాగిన వారిని.. జగన్కు ఏజెంట్లుగా పనిచేసిన వారిని ఇలా అందరి చిట్టా తీస్తున్నారు. వారిని దూరంగా పెట్టాలని చంద్రబాబు డిసైడ్ అయ్యారు. అయితే మనం మార్పులు చేర్పులను చూడబోతున్నాం.మరి కొత్తగా ఎవరిని నియమించబోతున్నారు చంద్రబాబు.. ఇది అసలైన క్వశ్చన్.. సమర్థులైన అధికారులు.. నిబంధనల ప్రకారం పనిచేసేవారు. ఇప్పుడు వీరికే కీలక పోస్టింగ్స్ దక్కబోతున్నాయి. అంతేకాదు సిఎంఓలోకి కొందరు కీలక అధికారులను తీసుకురాబోతున్నారు చంద్రబాబు.. ఐఏఎస్లు రాజమౌళి, కార్తికేయ మిశ్రాను ఏపీకి రప్పించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఏపీకి చెందిన ఏవీ రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్రపదేశ్ కేడర్ ఐఏఎస్ ఆఫీసర్.. 2014 టీడీపీ ప్రభుత్వంలో 2015–19 మధ్య సీఎం కార్యదర్శిగా సీఎంవోలో కీలకంగా పనిచేశారు.రాజమౌళిపస్త్రుతం ఉత్తర్రపదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంటర్నేట్ క్యాడర్ డివ్యుటేషన్పై ఆయనను ఏపీకి పంపించాలని చంద్రబాబు కేంద్రానికి ఓ లెటర్ పంపారు. ఇక కార్తికేయ మిశ్రా 2009 ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి.. ఆయన ప్రస్తుతం డివ్యుటేషన్పై కేంద్ర ఆర్థిక సేవల శాఖలో డిప్యూటీ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనను రిలీవ్ చేసి ఏపీకి పంపాలని కూడా కేంద్రానికి రిక్వెస్ట్ పంపారు. ప్రస్తుతం చంద్రబాబు ఎన్డీఏ సర్కార్లో చాలా కీలకం కాబట్టి వీరిద్దరు త్వరలోనే ఏపీకి రావడం కన్ఫామ్.. సీఎంలో కీలక బాధ్యతలు చేపట్టడం కూడా కన్ఫామ్.ఇప్పటికే సీఎం ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రను అపాయింట్ చేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి రవిచంద్ర 1996 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన అధికారి. 2014లో రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. సో చంద్రబాబు తన టీమ్ను మళ్లీ ఒక్కొక్కరిని అపాయింట్ చేస్తూ వస్తున్నారు. త్వరలో అన్ని విభాగాల అధికారులు కూడా మారిపోనున్నారు.ఇది అధికారుల విషయం.. ఇక పాలన పరమైన నిర్ణయాల విషయానికి వస్తే.. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి డెవలప్మెంట్పై స్పెషల్ ఫోకస్ పెట్టారు చంద్రబాబు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు రెడీ అయిపోయారు. ఇక అమరావతి విషయానికి వస్తే.. గతంలోల్లాలో పనిచేసిన అధికారులను పిలిపించుకుంటున్నారు. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా పనిచేసిన పార్థసారథితో చర్చించారు. నిజానికి ఆయన రిటైర్డ్ అయ్యారు.. కాని ఆయనకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికి పాలన.. ప్రక్షాళన అన్న పదాలకు పూర్తి స్థాయిలో చంద్రబాబున్యాయం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

## గుంటూరు ఎస్పీ కార్యాలయంలో జగన్‌పై ఫిర్యాదు

అమరావతి: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన అవినీతి ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు, పలువురు అధికారులపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. అక్రమార్కులను చట్టపరంగా శిక్షిస్తామని చంద్రబాబు హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఈరోజు(ఆదివారం) మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డిపై బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరివురవు శ్రీధర్ శర్మ ఫిర్యాదు చేశారు. జగన్ రెడ్డి చేసిన ఫర్నిచర్ దొంగతనంపై విచారణ చేయాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

నాడు కోడెల శివప్రసాద్పై పగ.. : అసెంబ్లీలో ఉన్న ఒక కుర్చీ, సోపా తన క్యాంప్ కార్యాలయంలో ఉందని మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్పై కేసు పెట్టిన వైసీపీ ప్రభుత్వం.. ఇప్పుడు ఏకంగా జగన్ ఇంట్లోనే ప్రభుత్వ ఫర్నిచర్ ఉంటే ఏం సమాధానం చెబుతారని సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. పైగా జగన్ క్యాంపు నివాసానికి సెక్యూరిటీ, ఫర్నిచర్ రూపేన రూ. 3 కోట్ల 63 లక్షల వ్యయం చేసిన జీవోను కూడా బయటకు తీశారు.

2024 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఇప్పుడు తన క్యాంపు కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ ఫర్నిచర్ను జగన్ ఎందుకు వెనక్కి పంపలేదని ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జీవీరెడ్డి ట్విట్టర్వే దికగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వ ఫర్నిచర్ను వాడుకుని ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జగన్ వాడుకున్న ఫర్నిచర్కు విలువ కడితే చెల్లిస్తామని ఆ పార్టీ నేతలు చెబుతుండటం విస్మయాన్ని కలిగిస్తోందని అన్నారు. మరి నాడు దివంగత నేత కోడెల శివప్రసాద్ కూడా ఇదే కదా చెప్పిందని జీవీ రెడ్డి గుర్తుచేశారు. మరి వారిని దొంగ అన్నారని... ఇప్పుడు వీరిని ఏమనాలి? అని ప్రశ్నించారు. గతంలో కోడెల వైసీపీ ప్రభుత్వానికి రాసిన లేఖను జీవీ రెడ్డి తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు.

# మూడు వారాల్లో అన్నా క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం

● మూడు వారాల్లో అన్నా క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం ● పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి, జూన్ 16 : నిరుపేదలకు కేవలం రూ.5/- లకే ఉదయం టిఫిను, రూ.5/- లకే మధ్యాహ్న భోజనం మరియు రూ.5/- లకే రాత్రి భోజనం అందజేసే అన్నా క్యాంటీన్లను మూడు వారాల్లో పునరుద్ధరిస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పొంగూరు నారాయణ పేర్కొన్నారు. వెగలపూడి రాష్ట్ర సచివాలయంలో ఆదివారం ఉదయం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై మున్సిఫల్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా చేసిన ఐదు సంతకాల్లో అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైల్ కూడా ఉందన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 203 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినప్పటికీ 184 క్యాంటీన్లను ప్రారంభించగా మిగిలిన 19 క్యాంటీన్లు నిర్మాణ దశలో ఉండిపోవడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ కేంద్రాల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిరుపేదలకు కేవలం రూ.5/- లకే ఉదయం టిఫిను, రూ.5/- లకే మధ్యాహ్న భోజనం మరియు రూ.5/- లకే రాత్రి భోజనం అందజేసే అన్నా క్యాంటీన్ల వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అయితే నిర్వీర్యం అయిపోయిన అన్నా క్యాంటీను పునరుద్ధరించేందుకు అవసరమైన మరామత్మలు చేసేందుకు అంచనాలను రెండు మూడు రోజుల్లో అందజేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

గతంలో అన్నా క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను ఇస్కాన్ ఆధ్యాత్మిక సంస్థకు అప్పగించడం జరిగిందని, మూడు పూట్లా ఆహారం అందజేసేందుకు రోజుకు రూ. 73/- లను చార్జి చేయడం జరిగిందన్నారు. అయితే అన్నా క్యాంటీన్ల ద్వారా రోజుకి కేవలం రూ.15/- లకే మూడు పూట్లా ఆహారం అందజేస్తూ మిగిలిన రూ.58/- లను రాయితీగా ప్రభుత్వమే భరించడం జరిగిందన్నారు. రోజుకి 2.25 లక్షల మంది అన్నా క్యాంటీన్ల ద్వారా భోజనం చేసే వారని, తమ హయాంలో మొత్తం మీద 4 కోట్లు 60 లక్షల 31 వేల 600 ప్లేట్ల భోజన్నాన్ని అన్నా క్యాంటీన్ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. తొలుత మున్సిఫల్ ప్రాంతాల్లో ఈ అన్నా క్యాంటీన్లు పెట్టడం జరిగిందని, ఆ క్యాంటీన్లకు ప్రజల ఆధరణ ఎంతగానో ఉండటాన్ని గమనించిన చాలా మంది శాసన సభ్యులు గ్రామీణ ప్రాంతాలో కూడా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని అప్పటి



ముఖ్యమంత్రిని కోరగా, గ్రామీణ ప్రాంతాలకు కూడా మరో 150 అన్నా క్యాంటీన్లను ముంజూరు చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున ప్రజల ఆధరణను పొందిన అన్నా క్యాంటీన్లను మళ్లీ పునరుద్ధరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదంతో త్వరలోనే చర్యలు చేపట్టనున్న ఆయన తెలిపారు.

### తిరుమలలో భక్తుల సౌకర్యాలపై

# ప్రత్యేక దృష్టి

నూతన ఈవోగా ఐఏఎస్ అధికారి జె. శ్యామలరావు



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) నూతన ఈవోగా ఐఏఎస్ అధికారి జె. శ్యామలరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు క్షేత్ర సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామిని.. అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత మాజీ ఈవో ధర్మారెడ్డి అధికారికంగా బాధ్యతలను శ్యామలరావుకు అప్పగించారు. నూతన ఈవో దంపతులకు అర్చకులు వేదాశీర్వచనం ఇవ్వగా.. జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమీ తీర్థప్రసాదాలు అందజేశారు. తితిదే ఈవో కావడం అదృష్టంగా భావిస్తున్నా. ఈవోగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు. తితిదేలో పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తా. తిరుమలలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెడతా. దర్శనానికి వచ్చిన వారు ఇబ్బంది పడకుండా వసతులు కల్పిస్తాం. ఎక్కడైనా సమస్యలుంటే మా దృష్టికి తేవాలి అని ఈవో శ్యామలరావు తెలిపారు.

# నెల్లూరులో వలసల జోరు

● పవర్ కోసం పార్టీ మారుతున్న నేతలు..! ● ఏపీలో ఎక్కడ చూసినా ఇదే ట్రెండ్
● నెల్లూరు మేయర్తో మొదలైన వైసీపీ రాజీనామాల పర్వం

నెల్లూరు.. ఓడలు బండ్లు.. బండ్లు ఓడలవుతాయి. ప్రస్తుతం ఏపీలో ఎక్కడ చూసినా ఇదే ట్రెండ్ అవుతుంది. నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం ఇదే సామెత 2.0 కొనసాగుతోంది. 2019లో పదికి పది స్థానాలు గెలుచుకుంది వైసీపీ. అయితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అదే పదికి.. పది స్థానాలను జిల్లాలో కైవసం చేసుకుని ఈ రికార్డు తిరగరాసింది. ఎమ్మెల్యేలందరూ టీడీపీ ఖాతాలోకి వెళ్ళగా, ఎమ్మెల్సీలు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ కూడా అధికార పార్టీ వైపు పక్క చూపులు చూస్తున్నారట. నెల్లూరు నగర మేయర్ తో మొదలైన ఈ వలసల పర్వం ఎక్కడ దాకా వెళ్తుందో అన్నదీ హాట్ టాపిక్గా మారింది.

పదవి ఉంటే సరిపోదు.. ఆ పదవికి పవర్ ఉండాలి. పవర్ లేని పదవి ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే ఇదే ట్రెండ్ ప్రస్తుతం ఏపీ తోపాటు నెల్లూరు జిల్లాలో కూడా నడుస్తోంది. గతంలో వైసీపీలో గెలిచిన మేయర్ అబ్దుల్ అజీజ్ టీడీపీ ప్రభుత్వం రాగానే ఆ పార్టీలోకి మారిపోయారు. ఇదే పరిస్థితి ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో రిపీట్ అవుతోంది. వైసీపీలో మేయర్గా గెలిచిన స్రవంతి, ప్రస్తుతం టీడీపీ లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారట. కేవలం పదవి ఉంటే సరిపోదు పవర్ కూడా ఉండాలిగా అంటున్నారు నెల్లూరు జిల్లాలో పలువురు ప్రజా ప్రతినిధులు. పవర్ కోసం ఏ మాత్రం ఆలోచన లేకుండా పార్టీ మారేందుకు ఎవరికి వారు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఏపీలో నెల్లూరు జిల్లా వైసీపీకి స్ట్రాంగెస్టు జిల్లాగా కొనసాగింది. గత ఎన్నికల్లో నెల్లూరు జిల్లా వైసీపీ పదికి పది స్థానాలతో పాటు రెండు పార్లమెంట్ స్థానాలు సాధించింది. నెల్లూరు మేయర్ తోపాటు 54 డివిజన్ కార్పొరేటర్లలతో కలిపి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు స్థానాలో వైసీపీ విజయం సాధించి, జిల్లాలోనే వైసీపీ కి స్ట్రాంగెస్ట్ అని రుజువు చేసింది. అలాగే ఆ తరువాత జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లోనూ వైసీపీ సత్తా చాటింది.

నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ రెండు నియోజకవర్గాలు కూడా కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయి. గత ఏడాదిన్నర క్రితం వైసీపీ రూరల్ సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి వెళ్లడంతో, మేయర్ స్రవంతి కూడా కోటంరెడ్డి బాటలోనే పయనిస్తానని ఆయన వెంటే ఉంటానంటూ తేల్చి చెప్పింది. వైసీపీ మేయర్గా ఉంటూనే టీడీపీ లోకి వెళ్తున్నటు ప్రకటించారు. అయితే అది జరిగిన కొద్ది రోజులకే ఏమైందో ఏమో గాని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తమకు అవకాశం కల్పించారని అందుకే తాము వైసీపీ లోనే కొనసాగుతామంటూ మీడియా.ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ఏపీలో ఎన్నికల ఫలితాలు రావడం టీడీపీ అధికారంలోకి రావడంతో అందరూ ముందుగానే ఊహించినట్లే మేయర్ స్రవంతి దంపతులు వైసీపీకి రాజీనామా చేసి కీలక వ్యాఖ్యలు చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తమకు అవకాశం



ఇచ్చారని, వైసీపీ నేతలు బెదిరింపుల వల్ల పార్టీని వదిలి వెళ్లాల్సి వచ్చిందన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మన్నించి తమను అక్కున చేర్చుకోవాలని కన్నీరు పెట్టుకున్నంత పని చేశారు.

నెల్లూరు మేయర్తో మొదలైన వైసీపీ రాజీనామాల పర్వం జిల్లాలోని మిగినిన మున్సిపాలిటీలలో కొనసాగుతుందా అనే చర్చ మొదలైంది.. ఆత్మకూరులో మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికలకు ముందే ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి టీడీపీలో చేరిపోయారు. మిగిలిన వారిలో మరి కొంతమంది మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీలోకి వస్తారని అనుకుంటుంటే, అంత కంటే ఎక్కువగా పలువురు ప్రజా ప్రతినిధులే టీడీపీ గూటికి చేరేందుకు తొందర పడుతున్నారట. పవర్ ఉంటేనే పదవికి ఫలితం ఉంటుందంటూ బాహాటంగానే చెబుతున్నారట. లేదంటే పవర్ లేని పదవి ఉపయోగం లేదన్న ధోరణిలో కొందరు నేతలు ముందే సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవుతున్నారట. ఇక జిల్లాలో మిగిలిన ముగ్గురు ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్పర్సన్లు ఎంత మంది వైసీపీలో ఉంటారు. ఎంత మంది టీడీపీలోకి వెళ్తారు అనేది వేచి చూడాల్సిందే..!

# క్యాన్సర్ రహిత రాష్ట్రమే లక్ష్యం

● వైద్యారోగ్య శాఖను పూర్తిగా నిర్లక్ష్యం ● రాష్ట్ర ప్రజల ఆరోగ్యంతో గత ప్రభుత్వం చెలగాటం ఆడింది ● 5 కోట్ల 30 లక్షల మందికి స్క్రీనింగ్ పైనే తొలి సంతకం ● ఇంటింటి సర్వే పక్కాగా చేస్తాం ● మార్పు కోసం ప్రత్యేక కేంద్రాలు ● జవాబుదారీ తనంతో పనిచేస్తాం ● మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి.. ఆంధ్రప్రదేశ్ను క్యాన్సర్ రహితంగా చేయటమే తమ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆ విధంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా రాష్ట్రాన్ని మార్చడానికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిమ్స్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు కావాల్సిన అన్ని వసతులను అందించడంతో పాటు, ఇప్పుడు ఉన్న వసతులను, సేవలను మరింత మెరుగు పరుస్తామని చెప్పారు. కావాల్సినంత మంది సిబ్బందిని కూడా సమకూరుస్తామని, ఆ దిశగా చర్యలు కూడా ప్రారంభించామని ఆయన వివరించారు. ఈరోజు ఉదయం ఆయన రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తాను చేపట్టనున్న చర్యలపై మాట్లాడారు.

రాష్ట్ర ప్రజల్లో అత్యధికంగా క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నారు. ప్రతి ఏడాది సగటున 48 వేల మంది క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ల నివారణ కోసం చర్యలు తీసుకుంటాం. అందులో భాగంగా క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడంతో పాటు క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి ముందస్తు వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తాం. అందుకోసం దాదాపు 5 కోట్ల 30 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించాలని నిశ్చయించుకున్నాం. దానిపైనే నా తొలి సంతకం చేశాను అని వెల్లడించారు. రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధితో బాధిపడుతున్న, క్యాన్సర్ వచ్చి తొలి దశలో ఉన్న వారిని ముందుగా గుర్తించి వైద్యం అందిచడానికి చర్యలు చేపట్టాం. అందుకోసం ఇంటింటి సర్వే నిర్వహించనున్నాం. ఇందుకోసం సిబ్బందికి కావాల్సిన శిక్షణను ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇతర అంబాసిడర్లకు హోమీ బాబా క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ ద్వారా ఇప్పించనున్నాం. రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు ఆరోగ్యశ్రీ పథకం క్రింద గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.600 కోట్లను వెచ్చించడం జరిగింది. అదే విధంగా 18 సంవత్సరాల లోపు విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అందులో భాగంగానే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని 18 సంవత్సరాలలోపు విద్యార్థులు అందరికీ స్క్రీనింగ్ చేసే ఫైల్పై మరో సంతకం చేశాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువత పెద్దఎత్తున గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు అయినట్లు ప్రతి రోజూ వార్తలు వస్తున్నాయి. వీటిపైనా దృష్టి సారిస్తున్నాం. వీటికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మత్తు పదార్థాలకు బానిసలైన వారిలో మార్పు తీసుకురావడానికి డీఅడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. అత్యంత ప్రధానమైన ఆరోగ్య శాఖను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల ఆరోగ్యలను అసలు పట్టించుకోలేదు. ఆఖరికి నేషనల్ హెల్త్ మిషన్తో పాటు పలు కేంద్ర పథకాల కోసం వచ్చిన నిధులను కూడా దారి మళ్లించారు. ఈ విషయంలో కోర్టులు మొట్టికాయలు మొట్టినా, కేంద్రం పెనాల్టీ వేసినా గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్య దోరణిలో వ్యవహరించిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కూడా నీరుగార్చే విధంగా అమలు పర్చారన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకోకుండా అనుబంధ ఆసుపత్రులను అభివృద్ధి చేయకుండా, మౌలిక వసతలు కల్పించకుండా తొందరపాటు చర్యగా రాష్ట్రంలో వైద్య కళాశాలను మంజూరు చేశారు అని మండిపడ్డారు సత్యకుమార్. ఈ ఎన్నికల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా జవాబుదారీ తనంతో పనిచేసే ప్రభుత్వాలు వచ్చాయి.

# నోరు జారితే ఊరుకోం



● కేఆర్‌పై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు ● ది సీటీ ఎన్జీవో సంఘ నాయకులపై రాజేశ్వరి మండిపాటు
● వాణిజ్య పన్నుల శాఖలో అవినీతిపై విచారణ జరపాలి ● అనంతపురం, విశాఖ డివిజన్లపై దృష్టి సారించాలి
● 1.0 - 2.0ల పేరుతో శాఖను సర్వనాశనం చేసారు ● ఉన్నతాధికారుల అండతో అవినీతి రాజ్యమేలుతోంది
● కొత్త ప్రభుత్వం సత్వర విచారణలు చేపట్టాలి

విజయనగరం.... తమ నేత కేఆర్ సూర్యనారాయణపై ఉద్దేశ పూర్వకంగా ది సీటీ ఎన్జీవో సంఘ నాయకులు ఆక్రోశం వెల్లగక్కుతున్నారంటూ భగ్గుమన్నారు వాణిజ్య పన్నుల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ విజయనగరం డివిజన్ అధ్యక్షురాలు అలికాన రాజేశ్వరి . గత కొన్ని రోజులుగా ది సీటీ ఎన్జీవో సంఘ నాయకులు చేస్తున్న ప్రకటనలపై ఆమె స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమార్కులంతా జతగలిసి ఉద్యోగుల కోసం పాటు పడుతున్న కేఆర్ పై ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. జీత భత్యాల విషయంలో గవర్నర్ కలుగ జేసుకోవాలని కోరితే... దానిన మసిపూసి మారేడు కాయ చేసిన గత ప్రభుత్వనేతలు కేఆర్పై కేసులు నమోదు చేసిన విషయాన్ని పక్కదారి పట్టించేలా ప్రకటనలు చేయటమే కాకుండా, ఢిల్లీలో న్యాయపరంగా ప్రభుత్వం నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నాలు చేస్తే దానిని పరారి అంటూ వక్రోక్తులు మాట్లాడుతున్నారంటూ మండి పడ్డారు రాజేశ్వరి.

వాణిజ్యపన్నులశాఖ లో పునర్వ్యవస్థీకరణ 1.0 పేరుతో కొత్తగా ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నప్పుడు సర్కిల్ కార్యాలయాలు పెంచకుండా ఒకే సర్కిల్ ని రెండు ముక్కలు చేసి క్రింది స్థాయి సిబ్బంది ని సర్దుబాటు చేసినప్పుడు వీరంతా ఎక్కడున్నారని నిలదీసారు. రహస్య నివేదికలతో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి స్థాయి అధికారులు శాఖా పరంగా కొంతమంది కుహనా సంఘ నాయకులు కుమ్మక్కైన విషయం అందరికీ తెలిసిందేనని, రహస్య నివేదికలను అప్రూవల్ చేయించుకొని 1.0 అద్భుతం, అమోఘం అంటూ తలాడించిన విషయం తెలియంది కాదన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాలే లక్ష్యంగా శాఖను ఇష్టారాజ్యంగా మార్చేసిన నేతలంతా తమ ఆటలు సాగకుండా చేస్తున్న కె ఆర్ సూర్యనారాయణ ను పనిగట్టుకుని ఆఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 1.0 సమయంలో ధర్నా చేస్తున్నది సోదర సంఘ నాయకులే నని కనీస ఇంగిత జ్ఞానం లేకుండా హేళన చేసే వీరు ఉద్యోగసంఘ నేతలని చెప్పుకోవటం తలవంపులని మండిపడ్డారు. దీనికి తోడు తాజాగా 2.0 పేరుతో వాణిజ్యపన్నులశాఖ ను సర్వనాశనం చేసేందుకు సిద్ధమైన వీరి కుట్రలు బహిర్గతం అవుతుండటంతో కేఆర్ సూర్య నారాయణ ఉంటే తమ ఆటలు సాగవని భావిస్తున్న ఏపీ సీటీ సర్వీసెస్ అసోసియేషన్ సంఘ నాయకులను వేధింపులకు గురి చేయటం ద్వారా సూర్యనారాయణ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి ఉద్యోగలను తమవైపుకు తిప్పుకోవాలని చూస్తున్నట్టు కనిపిస్తోందన్నారు. నిరాధార కేసులతొ కేఆర్ని అజ్ఞాతంలో కి పంపి తమకు అనుకూలురు కోసం అక్రమ, అడ్డుగోలు జీవోలు జారీ చేయించుకుని పదోన్నతులు పొందిన వైనంతో పాటు శాఖా పరంగా 1400 పోస్టులు రద్దు చేయించిన విషయాన్ని బట్టబయిలు చేస్తున్నామన్న దుగ్ధ వీరిలో కనిపిస్తోందని మండి పడ్డారు రాజేశ్వరి. ఒక సీనియర్ సంఘ నాయకుడిగా ,అనుభవజ్ఞుడిగా ఉద్యోగుల పట్ల తన బాధ్యత ను గుర్తెరిగిన కేఆర్ సుప్రీం నుంచి ఊరట పొందాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఐక్య వేదిక ను ఏర్పాటు చేసి చైతన్యపరచడాన్ని జీర్ణించుకోలేని వారు చవకబారు సంఘ నాయకులు బురద జల్లటం మొదలు పెట్టారని. తద్వారా తమ ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకోవాలనుకున్నట్టుందని అన్నారు. ప్రధానంగా 1.0 మరియు 2.0 ల లో జరిగిన అవకతవకలు పై విచారణ జరిపి ,అక్రమాలు చేసిన ఉన్నతాధికారులు పై చర్యలు తీసుకోవాలని తాజాగా ఏర్పడిన ప్రభుత్వానికి వినతిస్తూ... రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ సీటీ సర్వీసెస్ అసోసియేషన్ పత్రికా ప్రకటనలుపై సానుకూల స్పందనలు కనిపిస్తుండటంతో తప్పులలో భాగస్వామ్యం అయిన ఉన్నతాధికారులు కొందరు ది సీటీ ఎన్జీవో సంఘ నాయకులను సూర్యనారాయణ పై ఉసి గొల్పుతున్నారన్నది అందరి తెలుస్తోందని అన్నారు. ది సీటీ ఎన్జీవో సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిని అని చెప్పుకొని తిరుగుతున్న భువనూరి వెంకటేష్ బాబు గతంలో అనంతపురం జిల్లాలో జరిగిన కోట్లాది రూపాయలు చలాన కుంభకోణం లో ఇతను చేసిన నిర్వాకానికి ఒక మహిళా అధికారి బలి అయిపోయారు. ఉంబతాధికారుల కాళ్ళు పట్టుకొని,కొంతమంది కుహనా నాయకుల సపోర్ట్ తో తప్పించుకుని తిరుగుతున్న వెంకటేష్ బాబు పై తక్షణమే దర్యాప్తు సంస్థలతో కోట్లాది రూపాయల చలాన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని రాజేశ్వరి డిమాండ్ చేశారు గతంలో విశాఖపట్నం ది సీటీ ఎన్జీవో సంఘం డివిజన్ అధ్యక్షుడు అల్లెన రమేష్ కుమార్ చేసిన అవినీతి పుట్టలపై ప్రభుత్వం దృష్టి సారించబోతోంది. ఆదిశగా అడుగులు పడనున్నాయని, ఇందుకు కేఆర్ సారథ్యంలోని సంఘమేనని బెంబేలెత్తున్న ఉన్నతాధికారులు ఈ విష ప్రచారాలు చేయిస్తున్న విషయం యదార్థం. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం వాణిజ్యపన్నులశాఖ ను ప్రక్షాళన చేసి అవకతవకలు,అక్రమాలు చేసిన అధికారుల పై చర్యలు తీసుకొని వాణిజ్యపన్నులశాఖ కు పూర్వ వైభవం తీసుకొచ్చి ప్రభుత్వ ఖజానాకు మెండుగా ఆదాయాన్ని తెచ్చే విధంగా చేస్తారని రాజేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు

# కాలేజ్ విద్య కమిషనర్ పోలా భాస్కర్‌కు అదనపు బాధ్యతలు



అమరావతి .. ఏపీ ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా పోలా భాస్కర్ ను నియమించింది. కాలేజ్ విద్య కమిషనర్ పోలా భాస్కర్ కు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఏపీ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న జే. శ్యామలరావు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవోగా నియమితులైన సంగతి తెలిసిందే. టీటీడీ ఈవోగా ఆదివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈవోగా ఉన్న ధర్మారెడ్డిని ఏపీ ప్రభుత్వం తొలగించింది. దీంతో ఖాళీ ఏర్పడటంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

కాగా.. ఏపీ ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. నిన్న ఉండవల్లిలోని తన నివాసంలో ఏపీ మంత్రి నారా లోకేష్ ఉన్నత విద్యశాఖ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కింద ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిల వివరాలను సమర్పించాలని రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. విద్య శాఖ ముఖ్య అధికారుల సమావేశంలో లోకేష్ మాట్లాడారు. తాను పాదయాత్ర నిర్వహించిన సమయంలో వేలాది విద్యార్థులు ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల తమ సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోయాయని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2018-19 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్ల వివరాలు, ఎప్ సెట్ లో ఇంటర్మీడియట్ మార్కుల వెయిటేజి ఏమేరకు ఇవ్వాలి, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు ఏమేరకు ఉండాలనే విషయమై కూడా నోట్ సమర్పించాలని లోకేష్ కోరారు. ఉన్నత విద్యాసంస్థల్లో ఖాళీలు, రికట్ మెంట్ చేయాల్సిన ఫ్యాకల్టీ వివరాలు, రాష్ట్రవిభజనలో ఉన్నత విద్యకు సంబంధించిన పెండింగ్ అంశాలు, లెర్నింగ్ మ్యానేజ్ మెంట్ సిస్టమ్ ఫలితాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై పూర్తిస్థాయి నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 37AABCT0343B1ZX
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిల నుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **24.06.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 26.06.2024, 12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం-17-11-12ఎ, జీవర్ కాంప్లెక్స్, ఫోర్ట్ జంక్షన్ దగ్గర, విజయనగరం-535002. (విజయనగరం జిల్లా) (1997)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- విజయనగరం-కోట(1997)- MHL- 3787, విజయనగరం-కామాక్షి నగర్ రోడ్(5374)- MLM- 5,

**2వ వేలం తేదీ : 26.06.2024, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 49-34-24 మెయిన్ రోడ్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, -530016 (విశాఖపట్నం జిల్లా) (1489)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అనకాపల్లి-గుల్లపల్లివారి వీధి(2149)- MHL- 3143, అచ్యుతాపురం(AP)(4744)- MSL- 10195, దాబా గార్డెన్స్-విశాఖపట్నం(0818)- MHL- 2538, విశాఖపట్నం-చిన్న వాల్తేర్(3139)- MSL- 23308, విశాఖపట్నం-సీతమ్మధార(3071)- MHL- 2539,

**2వ వేలం తేదీ : 26.06.2024, 04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డే అండ్ నైట్ జంక్షన్ మెయిన్ రోడ్, శ్రీకాకుళం-డే నైట్ జంక్షన్-532001 (శ్రీకాకుళం జిల్లా) (2512)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పలాస-కాశీబుగ్గ(1741)- MHL- 1653,

గమనిక:- వేలం వేసే తేదీ (24.06.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : విశాఖపట్నం
Date : 17.06.2024

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం 17 జూన్ 2024

features@suryaa.com

## స్వేదాన్ని విశ్వసించు



స్వేదాన్ని విశ్వసించు
స్థైర్యాన్ని శ్వాసించు
నీ శక్తి పై విశ్వాసముంచు
కాలమే జవనాశ్వమై
స్వప్న తీరాలకు చేరుస్తుంది
పాల పుంతల్ని పాదాక్రాంతం చేసి
నిన్ను విశ్వ విజేతను చేస్తుంది
కాదంటావా?
దేహమంతా సందేహ భరితమై
అణువు అణువు లో అనుమానం నిండితే
అడుగు అడుగులో భయం పొంగితే
పిచ్చుకలూ పరాచికాలాడతాయి
నచ్చిన దారంతా,
చీకటి ముళ్ళు గుచ్చుతూనే ఉంటాయి
పూచిక పుల్లలే కాళ్ళకు సంకెళ్ళై
చిరు ఆశలైనా మరీచికలౌతాయి
నీ యిష్టం మరి.

**– డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ,**
**పార్వతీపురం. 94408 36931.**

## జ్ఞాపకాలు మాసిపోవు



కవితలు ఉంటాయి
ఆరోపణలు ఉంటాయి
కథలు ఉంటాయి
సంభాషణలు ఉంటాయి
అన్నీ మరిచిపోతాము
జ్ఞాపకాలు ఎప్పటికి
మాసిపోవు
అయినవారు దూరంగా
వెళ్లినపుడు
వారి పరిమళాలు
మోసుకుంటూ వచ్చేవే
జ్ఞాపకాలు
జీవితం ఒక ప్రవాహం
నీరంతా వెళ్లిపోయాక
మిగిలిపోయినవేమిటిజి
మనతో ఉన్న జ్ఞాపకాలే కదా
ప్రపంచంలోకి ఇలా రావడం
ప్రపంచం నుంచి అలా
వెళ్లడం
వచ్చేటపుడు తీసుకొని రావడం
వెళ్లేటపుడు తీసుకుని పోవడం జ్ఞాపకాలే కదా
బంధాలు తెగిపోయినట్లు
అద్దం విరిగిపోయినట్లు
మనసు కష్టంలో ఉందిప్పుడు
మనసు నిండా ఉన్నవి జ్ఞాపకాలే కదా

**అరుణ డేనియల్**
**9000606889**

## వందనం కవిసార్వభౌములకు వందనం



పవిత్ర కృష్ణవేణీ తరంగిణులలో గ్రుంకులిడి,
అమరలింగేశ్వరుడి
డమరుక నాదం నినదించిన
పుణ్యభూమిగా ఖ్యాతినొంది,
తొలి "తెలుగు పదాలు" వెలుగు చూసిన
శాసనానికి మూలస్థానమై,
ప్రేమనూ, భూతదయనూ,
సమతావాదాన్నీ ప్రబోధించిన,
బుద్ధుడు నడయాడిన
పావన ప్రదేశమై,
భరతమాత సమైక్యతకు పునాదులు వేసి,
ఆంధ్రపౌరుషానికి ప్రతీకయైన
గౌతమీపుత్ర శాతకర్ణికి జన్మనిచ్చిన
వీరగడ్డగా పేరుగాంచి,
అశేషజనావళికి అన్నంపెట్టిన
"ధాన్యకటకం",

జ్ఞాన, విజ్ఞానాలు వెదజల్లిన,
తెలుగు సాంస్కృతీదీపమైన,
తెలుగువాడి దివ్యానుభూతైన
"అమరావతి"ని
ఆంధ్రుల అపురూప రాజధానిగా
వెలుగొందింపచేయాలన్న
పాలకుని యత్నాన్ని వమ్ముచేయ,
మూడుముక్కలాటకు తెరతీసిన
విధ్వంసకారుల కుటిలయత్నాలను
ఈసడించుకొన్న జనత
అనువుగాని వేళలో మౌనం వహించి,
సమస్యకు పరిష్కారం చూపే వేళలో,
అరాచకాలకు,
అన్ని రంగాల విధ్వంసాలకు
చరమగీతం పాడి,
తన స్వాప్నికునికి తిరిగి పట్టం కట్టిన వేళ
ఐదేళ్ల కష్టాలు,కడగండ్లు,అవమానాలు
తొలగిపోయాయన్న సంతోషంతో,
ఆవరించిన అంధకారాన్ని పారద్రోలే
చంద్రోదయం వచ్చిందన్న ఆనందంతో
అమరావతి మెరిసి మురిసింది.

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**


## ప్రేమ గాలి తగిలితే.

ఎంతో ఎత్తుకెదిగిన
పర్వతాలు సైతం
పాదక్రాంతం అవుతాయి
ప్రేమ గాలి తాకీతాకగానే

నదిలా వేగంగా
ప్రవహించే కాలం
కూడా ఘనీభవించి
పోతుంది తనలో
లయమైన నిశ్చల
ప్రేమ పరవశానికి
ప్రచండ గ్రీష్మ రుతువు
కూడా వసంత
గీతాన్ని పాడగలదు
మోడు వారిన
కొమ్మలపై వాలిన
ప్రేమ పక్షులని చూసాక
లేత ఎర్రని
ఉదయ భానుడు
కూడా ఆమె
ప్రేమ నయన వీక్షణలు
పడితే వెండి వెలుగులు
అమాంతం కుమ్మరిస్తాడు

**శ్రిష్టి శేషగిరి**
**9290652632**

# ప్రవరుడి రూపంలో వరూధినిని పొందిన గంధర్వ కుమారుడు



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**

ప్రవరాఖ్యుడు తనను తిరస్కరించి, తన్ను తోసిపుచ్చి వెళ్లిపోయిన తరువాత వరూ ధిని అతడి ఆకారాన్నే తన చిత్తంలో నిలుపుకొని, క్షోభకు గుర్నై, అతడి చక్కదనాన్ని మరీ–మరీ తలచు కుంటూ మన్మథబాణాల తాకిడికి తట్టుకోలేక పోయింది. దుఃఖంతో అక్కడ వుండలేక ఆ కొండ దరిదాపుల్లో అడవుల్లో పడి తిరుగుతూ, ప్రవరుడు వెళ్లిన జాడ వెదికి–వెదికి కానలేక చెలికత్తెల దగ్గర తన బాధను వెళ్లబోసుకుంది. దైవమా! ఏంచేయాలి అని వాపోయింది. ఒకటికి పది మార్లు ప్రవరుడిని తలచుకుంటూ, అతడి సౌందర్యాన్ని గుర్తుచేసుకుంటూ, అలాంటివాడితో సౌఖ్యం పొందని ఆడుదాని చక్క దనం, యౌవనం, ప్రాణం నిష్ప్రయోజనం అని అనుకున్నది వరూధి ని. దేవతాస్త్రీ కావడం వల్ల చావులేని తన చక్కదనమంతా పాడుకొం పకు దీపంలాగా అయిపోయిందే అనుకున్నది. ఇలా వితర్కించు కుంటూ వరూధిని మన్మథ తాపానికి శరీరం తల్లడిల్లుతుంటే ఆ విరహానికి తాళలేక పోయింది.

వరూధిని పడుతున్న అవస్థ ఇంత అని వర్ణింప సాధ్యపడలేదు. ఇంతలో కటిక చీకట్లు కమ్ముకున్నాయి. ఆ వెంటనే చంద్రోదయం అయింది. వెన్నెల నిండారింది. ముడుచుకొని పోయిన పద్మాల నుండి తుమ్మెదలు రొద చేస్తూ బయటికి వచ్చాయి. కలువలు వికసించాయి. చంద్రకాంత శిలలు కరిగాయి. సముద్రం ఉప్పొంగిపోయింది. మన్మథుడు వరూధిని లాంటి విరహులను వేధించసాగాడు. చంద్రుడి వల్ల బాధకు తాళలేక వున్న వరూధినిని ఆమె చెలికత్తెలు ఒప్పించి ఇంటికి తీసుకోనిపోయారు. తనకు విరహతాపం కలగడానికి ప్రేరేపిస్తున్న చంద్రుడి మీద వరూధిని కోపగించుకున్నది. మన్మథుడినీ నిందించింది. మన్మథ తాపం హెచ్చుకాగా చల్లగా వీస్తున్న దక్షిణపు గాలిమీదా కోప్పడ్డది. ఇలా పలుకుతూ వరూధిని తాపం పెరిగిపోయి మూర్ఛిల్లింది. చెలికత్తెలు ఉపచారాలు చేసి ఆమె తెరుకునేట్లు చేశారు. ఇంతలో తెల్లవారింది. సూర్యోదయం అయింది.

చెలికత్తెలు వరూధినిని ఊరడిస్తూ ఆమెను తిరిగి మామూలు మనిషిని చేసే ప్రయత్నం చేశారు. వీణ మీటమన్నారు. పంజరంలో వున్న చిలుకలకు, గోరువంకలకు మాటల నేర్పమన్నారు. ప్రవరుడి ప్రసక్తి తెస్తూ చెలికత్తెలు, "ఆ ప్రవరుడేమన్నా ఇంద్రుడా? చంద్రుడా? అతడి పొందుకు ఇంతగా చింతపడడం ఎందుకు? ఇవ్వాళ కూడా ఆ ఉద్యానవనానికి పోదాం. మనం పోయేసరికల్లా ఆ ప్రవరాఖ్యుడు అక్కడికి రాకుండా వుండలేదు. నీ అందచందాలు చూస్తే ఎవరికైనా వెర్రి పుట్టదా? అతడిని వశపర్చుకోవడం ఎంతపని? వాడు మళ్లీ నిన్ను చూస్తే ఆగుతాడా?" అని అన్నారు. చెలికత్తెల మాటలకు ఓదార్పు చెందిన వరూధిని దగ్గరలో వున్న గంగానదిలో ముఖం మాత్రం కడుక్కొని, ఎలాంటి అలంకారం చేసుకోకుండా కృశించిన శరీరంతో మెల్లగా చెలికత్తెలతో శృంగారపు తోటకు పోయింది.

ఇదిలా వుండగా, మునుపొక గంధర్వుడు వరూధిని సౌందర్యాన్ని, ఆమె శృంగారచేష్టలను చూసి, మోహించి, ఆమె దానికి సమ్మతించకపోవడంతో ఆమెను ప్రేమించే ఉపాయం కొరకు అన్వేషిస్తున్నాడు. వరూధిని ప్రవరాఖ్యుడిని వలచిన విషయం, ఆమెను అతడు తిరస్కరించడం వల్ల వరూధిని మన్మథ వ్యధ పడుతున్న వృత్తాంతం విని ఒక ఆలోచన చేశాడు. ఎలాగైనా ప్రయత్నించి వరూధిని సమాగాన్ని పొందాలని నిర్ణయించుకొని ఆమెకన్నా ముందుగా ఆమె విహరించడానికి వచ్చే ఉద్యానవనానికి చేరి ఒక చెట్టు నీడన ప్రవరాఖ్యుడి రూపంలో, బ్రాహ్మణ తేజస్సుతో నిలుచున్నాడు.

ఇంతలో వరూధిని చెలికత్తెలతో ఉద్యానవనానికి వచ్చి ఒక తామరకొలనులో దిగి జలక్రీడ చేయసాగింది. ఆ కొలను సమీపంలో వున్న ఒక చెట్టుకింద ప్రవరాఖ్యుడి రూపం దాల్చి వున్న గంధర్వ కుమారుడిని చూసి, ప్రవరుడే అని మనస్సులో నిశ్చయించుకొని, ఆతడిని చేరింది. ప్రవరుడి వేషంలో వున్న అతడిని చూడగానే వరూధిని గుండె జల్లుమన్నది. అతడి దగ్గరికి పోతుంటే అడుగులు తడబడ్డాయి. ముఖంలో దైన్యం కనిపించింది. కన్నుల్లో నీరు కారింది. తనను మోసపుచ్చావుకదా అని అంటూ డగ్గుత్తిక పడ్డది. తనను ఏలుకొమ్మని ప్రార్థించింది. గడచిన తాను పడ్డ బాధ చెప్పింది. ప్రవరుడు తన సదాచారాన్ని కాపాడుకుంటూ వుండమని, చిరకాలం లాగే బతకమని, తనను మాత్రం ప్రేమించమని కోరింది.

వరూధిని మాటలకు ప్రవరుడి రూపంలో వున్న గంధర్వుడు నిజంగా ప్రవరుడే అనిపించుకోవడానికి ముఖంలో కనిపిస్తున్న చిరునవ్వును కప్పిపుచ్చాడు. శరీరంలో కనపడే శృంగారచేష్టల ఉద్రేకాన్ని అభినయంతో దాచాడు. సన్నటి గొంతుతో ఇలా అన్నాడు. 'నా ముసలి తల్లితండ్రులను వదిలి, భార్య వియోగ దుఃఖం అనుభవిస్తుంటే ఇక్కడ ఎలా వుంటాను? ప్రేమతో నీ కౌగిట చేరే సుఖం ఇంద్రుడికి కూడా కలగదు. నువ్విలా నన్ను ప్రేరేపిస్తుంటే కూడదని అనడానికి నేనేమన్నా సన్యాసినా? ఇల్లు, తల్లిదండ్రులు ఏమయ్యారన్న చింత వున్నా నిన్ను వెతుక్కుంటూ వచ్చాను. నువ్వింతగా దైన్యంతో అడుగుతున్నావు కాబట్టి నా నియమాన్ని వదుల్తున్నాను. అయితే ఒక నియమం. మా ఆచారం ప్రకారం మన సంభోగ సమయంలో పరస్పరం మనం ముఖాలు చూసుకోరాదు. కన్నులు మూసుకోవాలి. ఈ నియమానికి నువ్వు అంగీకరిస్తే నాకు ఇష్టమే'.

## మనుచరిత్ర కథ-3


వ్రతం చెడ్డా సుఖం దక్కాలని, వరూధిని ఆమె వాంఛితం తీరగానే తనను వదలరాదని, తనంతట తాను పోదల్చుకున్నంతవరకు తనను విడువరాదని నిబంధన పెట్టాడు గంధర్వుడు. అలా బాస చేస్తే తనకు ఆమెతో వుండడానికి అంగీకారమే అని చెప్పాడు. ఆయన మాటలు విన్న వరూధిని, తన నోములు పండాయని అంటూ ఆయన చెప్పినట్లే చేద్దామని అన్నది.

ఆ తరువాత వరూధిని, మాయా ప్రవరుడుడైన గంధర్వ కుమారుడు ఇతర వ్యాపకాలు అన్నీ మాని చాలాకాలం ఆనందంగా గడిపారు. ఇంతలో వరూధిని గర్భవతి అయింది. ఆ దేవతాస్త్రీ తన మోసాన్ని కనిపెట్టుతుం దేమోనని భయపడ సాగాడు గంధర్వ కుమారుడు. శపిస్తుందేమోనని కూడా భయపడ్డాడు. ఆమెను విడిచి ఇక వెళ్లిపోదామని నిర్ణయించుకున్నాడు. ఒకనాడు ఆమెతో ఇలా అన్నాడు. 'నాకు పసరు రాసిపోయిన సిద్ధుడు ఈ కొండకు వచ్చాడు. నాకు కనిపించాడు. ఇంతకాలం నేనిక్కడ వుండడం వల్ల అక్కడ మా ఇంట్లో మా సంసార గతులన్నీ తారుమారయ్యాయి. నా తల్లిదండ్రులు దుఃఖించి శుష్కించిపోయారు. నీకు ధర్మం, అధర్మం తెలుసు. నేను ఇంటికి పోవాలి. నా వియోగానికి పరితపించవద్దు'.

గంధర్వ కుమారుడి మాటలకు వరూధిని దుఃఖపడ్డది. ఆమెను ఊరడించాడు. యోగవియోగాలు శాశ్వతం కాదన్నాడు. ఆమెను శాశ్వతంగా తాను వదలనని, సిద్ధుడిని ప్రార్థించి అతడిచ్చే పాదలేపముతో తరచూ వస్తూ–పోతూ వుంటానని అన్నాడు గంధర్వ కుమారుడు. ఆ విధంగా వరూధిని నమ్మేవిధంగా ఎన్నోరకాల ఇచ్చకపు మాటలు చెప్పి గంధర్వ కుమారుడు తన ఇష్టం వచ్చినట్లుగా వెళ్లిపోయాడు.

**(వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ ప్రచురించిన మనుచరిత్రము–తృతీయాశ్వాసం ఆధారంగా)**

# నానీల హృదయావిష్కరణ - నా చిన్ని హృదయం




నేటి ఆధునిక తెలుగు సాహిత్యానికి చేయూతనిస్తూ కొత్త రచయితలను ప్రోత్సహిస్తున్న సామాజిక మాధ్యమాలకు ధన్యవాదాలు చెప్పాల్సిన తరుణమిది,

ఒకప్పుడు ఈ పని పత్రికలు చేసేవి, ప్రస్తుతం వాట్సాప్, ఫేస్బుక్ సమూహాలు, ఈ ప్రోత్సహించే పనిని భుజానికి వేసుకొని తక్కువ కాలంలో ఎక్కువ మంది ఔత్సాహిక సాహితీవేత్తలను సాహితీ లోకానికి అందిస్తున్న శుభ తరుణం ఇది.

అందులో భాగంగానే రంగారెడ్డి ప్రాంతానికి చెందిన ఔత్సాహిక అధ్యాపక కవి "సుంకరి కృష్ణ ప్రసాద్" "నా చిన్ని హృదయం" అనే నానీల సంపుటితో మన ముందుకు వచ్చారు,

తన జీవితానుభూతులు అనుభవాల సమ్మేళనంతో వ్రాసిన ఈ నానీల అద్దంలో ప్రతి ఒక్కరి ప్రతిబింబం చూసుకోవచ్చును, మొత్తం 464 నానీలు **జీవిత అనుభవాలే కాదు, మానవ సంబంధాలు సామాజిక అంతరంగాలు, రాజకీయ రాగద్వేషాలు,.....** ఇలా ప్రతి అంశాన్ని చూసింది కృష్ణ ప్రసాద్ గారి "నాని నేత్రం"

మానవ నైజాన్ని మనిషి తనలోని కోర్కెలను ఆలోచనలను భిన్న కోణంతో క్రొత్త ఆలోచన రేకెత్తిస్తూ ఆవిష్కరించిన ఈ నానీలు కవికి గల నూతన దృక్పథంలో కనిపిస్తాయి. **"రెండు పక్షులూ/ ఒక్క ఉదుటున ఎగిరాయి/ ప్రేమ/ నాకు పరిచయమైంది"..** అంటూ ఈ చరాచర జగత్తులో ప్రేమ యొక్క గొప్పతనం అవసరం గురించి ఎంతో అందంగా ఆవిష్కరించారు, ఇలా ప్రేమ ఔన్నత్యం చాటే మరికొన్ని నానీలను ఇందులో మనం విభిన్నంగా చదవవచ్చు. **"ప్రేమతో పెంచిన/ మొక్క కాబోలు/ ఆకు ఆకులో/ ఆత్మ ప్రతిఫలిస్తోంది.."..** అంటూ అవకాశవాద ప్రేమలను పరోక్షంగా దుయ్యబడ్డారు,

అలాగే స్వేచ్ఛ వాతావరణమే ప్రేమ సామ్రాజ్య విస్తరణకు ఆయువు అనే గొప్ప సత్యం చాటి చెబుతూ ప్రేమకు స్వేచ్ఛకు గల అవినాభావ సంబంధం గురించి అందంగా, ఆసక్తికరంగా, అనేకమార్లు ఉదహరించారు.

స్వయంకృషితో సాధించిన విజయం మనకు ఎంతటి హాయిని సంతృప్తిని అందిస్తాయో చెబుతూ **"దారి తప్పిన వాడే కొత్తదారులు కనుగొంటాడు" అనే జీవిత సత్యం చెబుతూ.."నేను దారి తప్పడం/ మంచిది అయింది/ అనేక సత్యాలు/ తారసపడ్డాయి"..** అంటూ అన్వేషణ ద్వారా లభించే విలువలను చక్కగా ఇందులో ఆవిష్కరించారు కవి సుంకరి,

స్త్రీ మనసును ఆవిష్కరించడంలో కూడా ఈ నానీల కవి తనదైన హృదయావిష్కరణ మనోహరంగా చేశారు, **"పచ్చని కొండల మధ్య/ నిశ్చల సరస్సు/ అది/ ఆమె మనస్సు..." అంటు.** కృష్ణ ప్రసాద్ గారు నానీల సాగుకు కొన్ని అంశాలను ప్రత్యేకంగా ఎంచుకొని, వాటి తోనే .. తన నానీలను పొదిగిన వైనం మనం ఇందులో చూడవచ్చు. ఇక్కడ కొన్ని నేపథ్యాలకు కొన్ని అంశాలను సూచి కలుగా ఎంచుకోవడం విశేషం. బాల్యానికి గాలిపటం, సహనానికి మొక్క, ప్రేమకు ప్రకృతి, శాంతికి పావురం,.... ఇలా ఇందులోని ప్రతి నాని ఒక ప్రత్యేకతను కలబోసుకుని ఆవిర్భవించింది. ఆసాంతం చదివాక అనిర్వచనీయమైన అక్షరానుభూతి పాఠకుల సొంతం కావడం తథ్యం.. ఇక తెలుగు నానీల సృష్టికర్త డాక్టర్ ఎన్. గోపి గారి అక్షరాశీస్సులు అందని నానీల సంపుటి ఇంతవరకు వెలవడలేదు, ఈ "నా చిన్న హృదయ–ఁమే" ఆ శాఖలో మొదటిదేమో !!?ఏది ఏమైనా గోపి గారి నానీల క్షేత్రంలో మొలిచిన మరో కొత్త నానీ మొక్క ఈ సంపుటి.

నా చిన్ని హృదయం (నానీ సంపుటి) పేజీలు:134, ధర: 60/– రూ, ప్రతులు: సుంకరి కృష్ణ ప్రసాద్ సెల్:– 94928 84122.

**సమీక్షకుడు: డా: అమ్మిన శ్రీనివాసరాజు, సెల్:77298 83223.**

# బ్రహ్మశ్రీ చాగంటి రామాయణ 'మానవీయ సంబంధాలు'




శ్రీ రామాయణం మానవీయ సంబంధములు. కోరి కోరి దశావతారాలలో ఒకటైన రామావతారం పరిపూర్ణమైన మనుష్యుడిగా ఈ భూమి మీద అవతరించింది .అలా అవతరించడానికి కారణం రావణ సంహారం ఒక్కటే కాదు. ఆ కాలంలో మనుషుల జన్మని రుషుల దగ్గర నుండి అందరూ అవమానించిన వారే .మానవ జన్మను తక్కువ చేసి మాట్లాడిన వారే .అలాంటి విపత్కర పరిస్థితుల్లో మానవ జన్మ గొప్పతనాన్ని నిరూపించడానికి వచ్చిన మానవ అవతారం రామావతారం

రాముడు అంటే రాశి భూతమైన ధర్మం అంటారు. రామాయణంలో దీన్ని మారీచుడు చెప్పాడు .అంత గొప్ప ధర్మమూర్తి రాముడు ఎందుకు కాగలిగాడు అని ప్రశ్న వేసుకుంటే విశ్వామిత్రుడు దగ్గర నేర్చుకున్నాడు ధర్మం యొక్క గొప్పతనం ఏమిటో. వశిష్ట మహర్షి "ఏష విగ్రహవాన్ ధర్మః "అని చెప్పాడు విశ్వా మిత్రుని గురించి. అలాంటి గురువు దగ్గర సేవించి నేర్చుకున్నాడు రాముడు ధర్మం గొప్పతనం ఏమిటో .నేర్చుకున్నాడు కాబట్టి జీవితంలో ధర్మం మీద నమ్మకం పోకుండా అలాగే నిలబడ్డాడు.

నేటి సమాజంలో నానాటికి దిగజారి పోతున్న నైతిక విలువలు రక్షణకు ప్రపంచం అంతటా పరుగులుతున్న అసుర ప్రవృత్తి నిరోధానికి పురాణ ఇతిహాసాలు ఎంతగానో ఉపకరిస్తాయి. మన సంస్కృతికి అద్దం పట్టే శ్రీమద్రామాయణం కరిగిపోతున్న సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు మానవీయ సంబంధాలు మరుగునపడి పోకుండా కాపాడుకోవడానికి చదువదగ్గ మహాకావ్యం శ్రీమద్రామాయణం. ఇలాం టి గొప్ప గ్రంధాన్ని చదివి ,ఆకలింపు చేసుకోగల సమర్థత సమయం లేని సగటు మానవజాతి మన సమాజం తయారయింది. ఏ పురాణమైన ఇతిహాస మైన సగటు మానవుడికి అర్థమయ్యే రీతిలో హృదయానికి హత్తకునేలా మని షిలో ధర్మ ఆచరణ పట్ల ఆసక్తి కలి గించగల ప్రభావంతో అనేక అనుగ్రహ భాషను చేస్తున్నారు బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు గారు.

వాగ్ధారలో వైభవం, ప్రతిభలో ప్రాభవం దారాలత్వం కలిసిన త్రివేణి సంగమం లాంటి వారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు. వెయ్యేళ్ల తెలుగు పద్యాలను 24 వేల రామాయణం శ్లోకాలు చెప్పిన పూజ గురువులు శ్రీ చాగంటి వారు. వినని వారికోసం అమృతధార అందించాలన్న సత్సంకల్పంతో ఆయన పలికిన ప్రతి అక్షరాన్ని ఒడిసిపట్టి శ్రీమద్రామాయణం మానవీయ సంబంధాలు కచ్చితంగా రూపొందించారు యువభారతి నిర్వాహకులు. ఇందులో శాంత వసంత ట్రస్ట్ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి గారు కూడా భాగస్వాములు అయ్యారు. పిల్లలకి రామాయణం ఎందుకు నేర్పుతామంటే, వాడు ఎంత గొప్పవాడైనా వంశం నిలబడేది, వంశానికి కీర్తి ప్రతిష్టలు వచ్చేది లోకం సంతోషించేది వాడి ధర్మ నిరతిని బట్టి .వాడు ఎంత చదువుకున్నా ఎంత గొప్పవాడైనా ధర్మం వదిలేసిన నాడు వాడికి ఆ కీర్తి ఉండదు. తరించిన వాళ్లు కూడా కింద పడిపోతారు. ధర్మం ప్రధానం .అంత ధర్మం రాముడికి వచ్చిందంటే విశ్వామిత్ర మానస గొప్పతనం .

రామాయణం మానవీయ సంబంధాలలో అసలు ఒక శిష్యుడు గురువు దగ్గర చేరడం గురుపట్ల వినయం ఉండడం ఎంత గొప్పదో చూస్తే, రాముడు ఏం చేశాడు రామాయణం చదివితే విచిత్రంగా ఉంటుంది. నిజానికి శ్రీ రామాయణ ప్రారంభమై మనుసుల మధ్య ఉండవలసిన గొప్ప అనుబంధాలలో చాలా గొప్ప ఆనందం గురువు గారితో ఉండే అనుబంధం సూచిస్తుంది. ఎందుకంటే ఎన్ని జన్మలెత్తినా అవసరం లేని జ్ఞానం ఇవ్వగలిగినవాడు ఎవరంటే గురువు మాత్రమే. ఇలాంటి చక్కటి విషయాలను బ్రహ్మశ్రీ కోటేశ్వరరావు గారు ఈ గ్రంథంలో చక్కగా వివరించారు.

నేటి కాలం మనుషులకు మానవ సంబంధాలను సందర్భానుసారంగా ఈ పుస్తకంలో చాగంటి గారు వివరించే ప్రయత్నం చేశారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదివితే మనలో ఉన్న అజ్ఞానం పోయి , మంచి మనిషిగా మారే అవకాశం కలుగుతుంది. చాగంటి వారి మాటలను చదివితే ప్రత్యక్షంగా ఆయన మాటలను విన్నట్లు మనకు కలుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరి దగ్గర ఈ పుస్తకం ఉండాల్సిందే.

"శ్రీమద్రామాయణ మానవీయ సంబంధాలు". 128 పేజీలతో ఉన్న ఈ పుస్తకాన్ని అందరూ తప్పనిసరిగా చదవాల్సిందే. పుస్తకం ముఖచిత్రం రామలక్ష్మణులు ఆంజనేయుడు బ్రహ్మశ్రీ చాగంటి గార్ల తో అందంగ చిత్రించారు.

పుస్తక ప్రతులకు: శాంతా వసంత ట్రస్ట్, రాజేంద్రనగర్, హైదారాబాద్

**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105**

## నడత నేర్పే గురువు..!


కుటుంబ మహావృక్షానికి
కనిపించే కాండం అమ్మ అయితే
కనిపించని తల్లి వేరు నాన్నే !
గృహాభివృద్ధి యంత్రానికి..
తనో ఇం'ధనమే' కాదు..
దారి దీపం కూడా నాన్నే !
ఇంటి గౌరవ భవ్య జ్యోతిగా..
ప్రేమామృత వితరణ శీలిగా..
గృహ దేహానికి వెన్నెముకే నాన్న !
నాన్న ఓ ఆత్మీయ నేస్తం..
వంశ భారాన్ని మోసే భుజం..
తన వారి రక్షక కవచం నాన్న !
పిల్లల్ని కంటికి రెప్పలా కాడి..
బతుకుదారి చూపే గురువుగా..
సాధనలో అసాధ్యుడు నాన్న !
తడబడినపుడు ఊతకర్రగా..
బెదిరినపుడు కొండంత అండగా..
ఇంటి దీపపు చమురే నాన్న చెమట !
నాన్న మనసు దూదంత మెత్తన..
పాల నురగంత తెల్లన, చల్లన..
తన త్యాగం అనన్య సామాన్యం !
కుటుంబ లతకు పందిరిగా..
ఎదిగే పసి మొక్కలకు ట్రీ గార్డుగా..
గృహ కాయానికి ప్రాణవాయువేగా నాన్న !

ఇంట్లో వెలుగులు పంచే కొవ్వొత్తిగా..
గృహ సంక్షేమమే ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసగా..
కుటుంబహిత శ్రమజీవే కదా నాన్న !
తొలి అడుగు అమ్మ వేయిస్తే..
తనో జీవన ప్రగతిపథ నిర్దేశకుడు..
ప్రత్యామ్నాయమే లేని అక్షయపాత్ర నాన్న !
అమ్మ అపురూప జన్మ ప్రదాత..
నాన్న అమూల్య జీవన పరమార్థ విదాత..
పురుషుడి జన్మకు సంపూర్ణార్థమే నాన్న !
ఆది గురువు అమ్మ అయితే..
లోక జ్ఞాన బోధకుడే నాన్న..
బతుకు బండి చక్రాలు అమ్మనాన్నలే !
తన హృదయం ఎవరెస్టంత ఉన్నతం..
సాగరమంత సువిశాల మనో వైశాల్యం
నాన్న మనసు అర్థం కాని అంతరిక్షం !
అమ్మ తొలి పలుకులు నేర్పితే..
నాన్న లోకజ్ఞానం నూరి పోస్తూనే..
హద్దుల్లేని ప్రేమ సామ్రాజ్యపు కాపలాదారు !
నాన్న లేని ఇల్లు గాఢాంధకారం..
చీకట్లను పారద్రోలే రవి కిరణ వెలుగు..
తన రుణం తీర్చకోలేన్నంత అంతరిక్షం !
కుటుంబ పుస్తకంలో నాన్నే అక్షరం..
జీవితాక్షరాలకు అర్థం నింపే జ్ఞాని..
తన త్యాగానికి తత్సమానమైంది లేదు !

తండ్రి కంటికి కునుకుండదు..
మదిలో మెదలని క్షణముండదు..
నాన్న దీవించని గడియుండదు !
తన తపన హిమవత్పర్వతమే కాదు..
పిల్లల రెక్కలకు ఎగరడం నేర్పించగల..
నైపుణ్య కేంద్రం కూడా నాన్నే సుమా !
నవ్వుల పరదాతో బాధల్ని కప్పేసి..
కన్నీళ్లను చెమటగా మార్చే నిరంతరాన్వేషి..
కళ్ళల్లో మెదిలే దైవ స్వరూపమేగా నాన్న !
నాన్నే హీరో..తను లేని జీవితం జీరో..
తన జీవితమో ఆదర్శ దీప స్తంభం..
బేషరతుగా జీవితాన్ని దారబోసే దైవం !

**మధుపాళీ**
**9949700037**

## గొప్ప చరిత్రను సృష్టించుకున్న మహాకవి స్వర్గీయ శ్రీశ్రీ!



అభ్యుదయ, సైద్ధాంతిక కవి స్వర్గీయ శ్రీ శ్రీ అంటేనే ఒక సంచలనం. ఆయన అన్యాయాలను, అక్రమాలను నిర్భయంగా ప్రతిఘటించే, ప్రశ్నించే ఒక గొంతుక అని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఈ విప్లవాత్మక, మనస్సు కవి, ఇప్పటి తరం మరియు భవిష్యత్ తరం సైతం గుర్తుపెట్టుకునే మహా కవి. ముఖ్యంగా భూస్వాములు కర్షక జీవులపై అవలంబించే ఆధిపత్య, దౌర్జన్యపూరిత, వేదించే అనాగరిక ధోరణి పై తన కలం పోటు ద్వారా నిప్పులు చెరిగిన, రగిలే అగ్ని జ్వాల ఈ శ్రీ శ్రీ . అంతేకాదు తన మేధోసంపత్తి ద్వారా ఈ సమాజం లో చోటు చేసుకునే మంచి, చెడుకు సంబంధించి జరగబోయే అనేక మార్పులను ముందే పసిగట్టి తన రచనా నైపుణ్యం ద్వారా భవిష్యత్తు తరాలకు తెలియజేసిన, చాటి చెప్పిన గొప్ప మానవతావాది, సహజ కవి ఈ శ్రీ శ్రీ అని నిస్సందేహంగా చెప్పవచ్చు.రచయిత అనే వాడు ఏ విధమైన స్ఫూర్తిదాయకమైన పంథా లో నడువాలో,ముందుకు పోవాలో తనదైన శైలిలో చాటిచెప్పిన మహనీయుడు,భూస్వామ్య వర్గాల దుర్మార్గపు వ్యవహారశైలి పై తన రచనల ద్వారా కన్నెర్ర చేసిన తిరుగుబాటువాది, ఒక విప్లవ శంఖం ఈ శ్రీ శ్రీ.ప్రతి ఒక్కరూ నైతిక విలువలు పాటిస్తూ ఒక మానవీయ కోణం లో జీవించాలని తన జీవితఆద్యంతం పరితపించిన గొప్ప సంఘసంస్కర్త.తనకే సాధ్యమైన రచనల ద్వారా జీవితాన్ని కాసి, వడపోసి మరీ ఈ సమాజాన్ని ఉద్దరించేందుకు కంకణం కట్టుకొని, తన ఆశయాలను, సిద్ధాంతాలను తన అభిప్రాయాలను ఎంతో ధైర్య సాహసాలతో చాటి చెప్పిన మహాపురుషుడు, అన్ని తరాల వారికి కూడా ఆయన ఒక రోల్ మోడల్ లాంటివారు అనడంలో ఏ మాత్రం అవాస్తవం కాదు.1910 జూన్ 20 న జన్మించిన శ్రీ శ్రీ దాదాపు 73 సంవత్సరాలు జీవించడమే కాదు తన అమోఘమైన రచనా నైపుణ్యం ద్వారా కులగజ్జిని, అంటరానితనం వంటి అనాగరిక పోకడలపై విరుచుకుపడిన, వాటిని తులనాడిన ఒక నిఖార్సైన మహాకవి శ్రీ శ్రీ. 1983 జూన్ 20 వ తేదీన అరాచకవాదులపై, దుర్మార్గులపై, దుష్టుల చర్యలపై పై తన రచనల ద్వారా తిరుగుబాటు ధోరణిని అవలంబించి, తన ఆక్రోశాన్ని వెళ్ళగక్కి,అలసి,సొలసి ఎట్టకేలకు ఏకంగా ఈ భూమ్మీద నుంచే శాశ్వత నిష్క్రమణ తీసుకున్నప్పటికీ తెలుగు సాహితి ప్రపంచం లో మకుటం లేని మహారాజు గా ఒక వెలుగు వెలిగి తన కంటూ ఒక చరిత్రను సృష్టించుకొని ప్రజల హృదయాల్లో ఎప్పటికి, ఎన్నటికీ చెరగని ముద్ర వేసిన మహాకవి, ప్రజల మనస్సులను గెలుచుకున్న ప్రజా కవి, ఎందరికో స్ఫూర్తిప్రదాత, ఆదర్శమూర్తి ఈ శ్రీ శ్రీ అనడం ఎలాంటి సందేహం లేదు. ఏదిఏమైనా తన అర్థవంతమైన, ప్రయోజనాత్మక, ఆలోచింప చేసే రచనల ద్వారా ఈ సమాజాన్ని, అశేష ప్రజానీకాన్ని గొప్ప గా ప్రభావితం చేసిన మహాకవి, ఒక విప్లవ జ్వాల, అన్యాయమైన, అక్రమమైన పంథాలో పోయే వారిపై తన రచనల ద్వారా సింహస్వప్నంగా నిలిచి వారి తప్పులను ఎండగట్టి తన జీవితానికే గొప్ప చారితార్థికత చేకూర్చుకున్న అరుదైన, భిన్నమైన శైలి ఈ అభ్యుదయ, మహాకవి శ్రీ శ్రీ సొంతం. ఏమైనా శ్రీ శ్రీ వర్ధంతి అయిన ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని మానవజాతి ఎదుగుదల, బాగుదల కోసం,వారి శ్రేయస్సు కోసం అలుపెరుగని పోరు సల్పిన మహాపురుషుడు, ఒక గొప్ప మానవీయ, నైతిక విలువలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే ఒక విప్లవ శంఖం శ్రీ శ్రీ కి మనమంతా చాలా గొప్పగా నివాళులు అర్పించే శుభ తరుణం ఇదే! అమర్ రహే, అమర్ రహే రగిలే, ప్రశ్నించే యోధుడు శ్రీ శ్రీ!

**– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660**



# నీట్ వివాదంపై సుప్రీం కమిటీతో దర్యాప్తు

### కేంద్ర మానవవనరుల శాఖ మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండు

డిల్లీ: నీట్‌లో అవకతవకల వ్యవహారంపై సుప్రీం కోర్టు ఏర్పాటు చేసే బ్యాంెందంతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర మానవవనరుల శాఖ మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండు చేశారు. భవిష్యత్తులో ఈ పరీక్షను సమర్థవంతంగా ఎలా నిర్వహించాలనే దానిపై అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. పీటీఐ వార్త సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన.. ప్రధాన మంత్రి మౌనంగా ఉండటం సరికాదన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని బలంగా లేవనెత్తాలని సిబల్ విజ్ఞప్తి చేశారు. అయితే, ఇది చర్చకు రాక పోవచ్చని, కోర్టు పరిధిలో ఉందని పేర్కొంటూ ప్రభుత్వం దీనిని అనుమతించకపోవచ్చన్నారు. **నీట్ పేపర్ లీక్లో బిహార్ ముఠా :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విధానంలో అవినీతి జరిగిందంటూ మీడియాలో వార్తలు గుప్పుమంటున్నాయి. గుజరాత్లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు ఎంతో కలవరపరిచాయి. జాతీయస్థాయిలోనూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తాజా పరిణామాలపై మాట్లాడుతున్న కొందరు.. గత యూపీఏ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని డైరెక్టర్లు 2010లోనే నీట్ నిబంధనలు రూపొందించారు. ఎంసీఐ అనేది ఆరోగ్యశాఖ పరిధిలోకి రాదు.. విద్యాశాఖ కిందకు వస్తుంది. అందుకే హెచ్ఆర్డీ మంత్రిగా నాకు దాంతో సంబంధం లేదు అని కపిల్ సిబల్ పేర్కొన్నారు. **సీబీఐతో కాకుండా..** భాజపా హయాంలో.. 2019లో ఐఎంసీఏ 1956 స్థానంలో ఎన్ఎంసీఏ చట్టాన్ని ఆమోదించారని, అందులోని సెక్షన్ 14లో నీట్ ప్రస్తావన ఉందన్నారు. అక్టోబర్ 29, 2020లో సుప్రీం కోర్టు కూడా ఈ చట్టాన్ని సమర్థించిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన.. గత యూపీఏ ప్రభుత్వానికి దీంతో సంబంధం లేదన్నారు. ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా ఈ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.

# కశ్మీర్‌లో మళ్లీ బుసలు కొడుతున్న ఉగ్ర భూతం

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక భేటీ



న్యూఢిల్లీ... కశ్మీర్లో ఉగ్ర భూతం మళ్లీ బుసలు కొడుతోంది. అమాయకులపై మారణ హోమానికి తెగబడుతోంది. దీంతో లోయలో కల్లోలం రిపీట్ అవుతోందా అనే భయం వుడుతోంది. మరి ముచ్చటగా మూడోసారి పవర్లోకి వచ్చిన నరేంద్ర మోదీ నేతృాఎత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం. ఉగ్రవాదం అణచివేతపై ఎలాంటి స్ట్రాటజీ అమలు చేయబోతోంది..? టెర్రరిస్టను ఎగదోస్తోన్న దాయాది దేశానికి ఎలా కౌంటర్ ఇవ్వనుంది..? ఆపరేషన్ కశ్మీర్పై మరోసారి దృాఎష్టి పెట్టింది కేంద్ర ప్రభుత్వం. గత కొన్నేళ్లుగా ప్రశాంతంగా ఉన్న జమ్ము కశ్మీర్లో ఈ మధ్య మళ్లీ ఉగ్ర దాడుల కలకలం నెలకుంటోంది. జూన్ 9వ తేదీన రియాసిలో బస్సుపై దాడి జరిగిన తర్వాత మరో మూడు చోట్ల ఉగ్రవాదులు దాడులు చేశారు. ఈ దాడులన్నీ ఉగ్ర కదలికలు లేని గ్రామాల్లో జరగడం కలకలం రేవుతోంది. దీంతో టెర్రరిజంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. జమ్ము కశ్మీర్లో శాంతిభద్రతల పరిరక్షణపై ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. ఉగ్రవాదం అణచివేతకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు పలు మార్గదర్శకాలను జారీ చేశారు. జూన్ నెల 29వ తేదీ నుంచి అమర్నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొననున్న నేపథ్యంలో అక్కడ తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా అమిత్ షా సమీక్ష నిర్వహించారు.

అంతర్జాతీయ సరిహద్దుల్లో బలగాల మోహరింవు, చొరబాటు యత్నాలు తిప్పికొట్టడం, ఉగ్రవాద నిర్మూలనా కార్యకలాపాలపై కూడా అధికారులతో షా చర్చించారు. జమ్మూ కశ్మీర్లో వరుస ఉగ్ర ఘటనలపై ప్రధాని మోదీ కూడా ఇటీవల సమీక్ష నిర్వహించారు. ఉగ్రదాడులను తిప్పికొట్టడానికి పూర్తిస్థాయిలో భద్రతా బలగాలను రంగంలోకి దించాలని ఈ సందర్భంగా ప్రధాని ఆదేశించారు. ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం రోజునే యాత్రికులే లక్ష్యంగా పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడి సంచలనం సృాఎష్టించింది. ఈ దాడిలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దారుణానికి పాల్పడింది తామే నంటూ పాకిస్థాన్కు చెందిన లష్కరే తొయిబాకు అనుబంధం సంస్థగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకుంది. భవిష్యత్తులో మరిన్ని దాడులకు పాల్పడతామని హెచ్చరించింది. ఆ ఘటన మరువక ముందే కథువా జిల్లాలోని హీరానగర్ సెక్టార్లో ఒక ఇంటిపై దాడి జరిగింది. దీంతో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఒక సీఆర్పీఎఫ్ జవాన్ అమరుడయ్యారు. దోడా జిల్లాలోని భదర్వా-పఠాన్కోట్ రహదారి సమీపంలోని ఒక చెక్పోస్టుపై జరిగిన దాడిలో.. రాష్ట్రీయ రైఫిల్స్కు చెందిన ఐదుగురు సిబ్బంది, ఒక పోలీసు అధికారి గాయపడ్డారు. ఇదే జిల్లాలోని మరో ఘటనలో ఒక పోలీసు అధికారి గాయాలపాలయ్యారు. పూంఛ్, రాజౌరీ ప్రాంతాలతో పోలిస్తే.. రియాసీలో ఉగ్ర ఘటనలు తక్కువ. కానీ ప్రస్తుతం అలాంటి ప్రాంతాల్లో ఉగ్రవాదులు పంజా విసురుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. దీంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం..ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు చేపట్టింది.

## వర్షాకాలం జాగ్రత్తగా ఉండాలి: రేవంత్ రెడ్డి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్త తదితరులు సీఎం వెంట ఉన్నారు. వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు.

## తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం కీలక సూచన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం కీలక సూచన చేసింది. తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర గనుల శాఖ కీలక సూచనలు చేసింది. తొమ్మిదేళ్లలో ప్రభుత్వం ఒక్క మినరల్ బ్లాక్ను కూడా వేలం వేయలేదని, జూన్ 30 నాటికి కనీసం ఆరింటికి వేలం పూర్తి చేయాలని సూచించింది. ఇప్పటికే రాష్ట్ర సర్కార్కు 11 బ్లాకుల జియాలాజికల్ నివేదికలను పంపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీటిలో ఐదు ఇనుప ఖనిజం, ఐదు సున్నపురాయి, ఒకటి మాంగనీస్ బ్లాకు ఉన్నట్లు తెలిపాయి.

**తెలంగాణకు భారీ వర్ష సూచన :** తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేం ద్రం పేరొంది. రాయలసీమ నుంచి మధ్య బంగా ళాఖాతం వరకు సముద్ర మట్టానికి 3.1 నుంచి 5.8 కిలో మీటర్ల ఎత్తు వరకు ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆసిఫాబాద్ , మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మలాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేరొంది.



# ఎలాన్ మస్క్ వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ

- ఈవిఎంలు పరిశీలించేందుకు అనుమతి లేదని వ్యాఖ్యలు
- ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై తీవ్ర ఆందోళనలున్నాయి

న్యూఢిల్లీ : ఎన్నికల ఓటింగ్ సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)లు హ్యాకింగ్ కు గురవ్వడంపై ప్రముఖ టెస్లా, స్పేస్ ఎక్స్ కంపెనీల అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను తొలగించడంతోనే హ్యాకింగ్ ను నివారించవచ్చంటూ ఆయన పేర్కొన్నారు. అయితే, భారత్ లో ఈవీఎంల పనితీరుపై ఇప్పటికే పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా స్పందించారు. దేశంలోని ఈవీఎంలను బ్లాక్ బాక్స్ అంటూ ఆయన అభివర్ణించారు. ముంబై నార్త్ వెస్ట్ లోక్ సభ స్థానం ఫలితాలపై దుమారం రేపిన వార్తా కథనాల్ని ఉదహరిస్తూ ఆయన సోషల్ మీడియా(ఎక్స్)లో పోస్ట్ చేశారు. ఇండియాలో ఈవీఎంలు ఒక బ్లాక్ బాక్స్. వాటిని పరిశీలించేందుకు ఎవరికీ అనుమతి లేదు. మా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతున్నాయి అంటూ రాహుల్ గాంధీ అందులో పేర్కొన్నారు. సంస్థల్లో జవాబుదారీతనం లోపించినప్పుడు ప్రజాస్వామ్యం బూటకంగా మారుతుంది. మోసానికి గరవుతుందన్నారు.

ముంబై నార్త్ వెస్ట్ లోక్ సభలో గెలిచిన అభ్యర్థి బంధువులు ఈవీఎంలకు కనెక్ట్ చేసిన ఫోన్ ను ఉపయోగిస్తున్నారంటూ వచ్చినటువంటి వార్తా కథనాలను ఉదహరిస్తూ అందులో షేర్ చేశారు. అయితే, ముంబై నార్త్ వెస్ట్ లోక్ సభ శివసేన ఎంపీ రవీంద్ర వైకర్ లోక్ సభ ఎన్నికల్లో 48 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు ఆయన గెలువుపై వివాదం నెలకొన్నది. అందుకు జూన్ 4న రెస్కో పోలింగ్ కౌంటింగ్ సెంటర్ బయట ఎంపీ రవీంద్ర వైకర్ బావ మంగేష్ పన్వాల్కర్ ఫోన్ వినియోగించారు. ఆ ఫోన్ వినియోగించడం వల్లే రవీంద్ర వైకర్ 48 ఓట్ల తేడాతో గెలిచారనే ఆరోపణలు వచ్చాయి. కౌంటింగ్ సెంటర్ లో ఉన్నటువంటి ఈవీఎం మెషిన్ కు మంగేష్ పన్వాల్కర్ ఫోన్ కు మధ్య కనెక్టివిటీ ఉందని, ఫోన్ లో ఓటీపీ సాయంతో కౌంటింగ్ సెంటర్ లో ఉన్న ఈవీఎం మెషిన్ ఓపెన్ అయ్యే విధంగా టెక్నాలజీని వినియోగించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు కూడా చెబుతున్నాయి. మంగేష్ పన్వాల్కర్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిజానిజాలను తెలుసుకునేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఈవీఎంలను నిషేధించాలంటూ ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలపై మాజీ కేంద్రమంత్రి, బీజేపీ సీనియర్ నేత రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. భారత్ లోని ఈవీఎంల తయారీ చాలా కట్టుదిట్టంగా ఉంటుందన్నారు. వాటిని ఎవరు కనెక్ట్ చేయలేరన్నారు.

## అల్లర్ల గురించి పిల్లలకు బోధించడం మా ఉద్దేశ్యం కాదు

### ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల్లో సిలబస్ మార్పుపై డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ స్పందన



డిల్లీ: తొమ్మిది నుంచి 12వ తరగతులకు సంబంధించిన సిలబస్లో కొన్ని పాఠ్యాంశాలను నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తొలగించడం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఉద్యమాలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్లు పాఠాలు, బాబ్రీ మసీదు కూల్చివేత వంటి మరికొన్ని అంశాలు తొలగించిన వాటిలో ఉన్నాయి. దీంతో కాషాయీకరణ చేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలపై ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ స్పందించారు. పాఠ్య పుస్తకాల ద్వారా చిన్నారులకు అల్లర్ల గురించి ఎందుకు బోధించాలి? సమాజంలో నేరాలు, హింస ఎలా సృాఎష్టించాలి? బాధితులుగా ఎలా మారాలి? అనే విషయాలను మన విద్యార్థులకు బోధించాలా? ఇదేనా విద్య ముఖ్య ఉద్దేశం. అసలు అల్లర్ల గురించి చిన్న వయసులో వారికెందుకు. అని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో దినేశ్ సక్లానీ పేర్కొన్నారు.

**అది మా బాధ్యత..** బాబ్రీ మసీదు లేదా రామ జన్మభూమిపై సుప్రీం కోర్టు తీర్పు ఇస్తే దాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చకూడదా? దాంట్లో సమస్య ఏమిటీ? కొత్త పార్లమెంటును నిర్మిస్తే వాటి గురించి మన విద్యార్థులు తెలుసుకోవద్దా? ఇటువంటి వాటిని చేర్చాం. చారిత్రక విషయాలతోపాటు సమకాలీన అంశాలను చేర్చడం మా బాధ్యత అని అన్నారు. సిలబస్ను కాషాయీకరణ చేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలపై స్పందిస్తూ.. విద్యార్థులకు వాస్తవాలను తెలియజేయడమే తమ ఉద్దేశమన్నారు. చరిత్రను తెలియజేసే అంశాలను వారికి బోధిస్తామని.. అంతేకానీ, యుద్ధానికి మద్దతుగా బోధన ఉండదన్నారు. బాధ్యత గల పౌరులను మాత్రమే సమాజానికి అందించాలనుకుంటున్నామని దినేశ్ పేర్కొన్నారు.

## ఒక్క లేఖతో తేల్చేసిన కేసీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి నేతృాఎత్వంలో ఈ ఏడాది మార్చి 14న ఏకసభ్య విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి, తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదావు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ను కూడా ఈ నెల 15వ తేదీలోవు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధం. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృాఎష్టకరం.

చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు అంటూ కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖతో అసలు ఈ కమీషన్ చెల్లదు అంటూ కొట్టిపడేశారు. ఈ విచారణ నుండి గౌరవప్రదంగా తప్పుకోవాలని జస్టిస్ నర్సింహారెడ్డికి విన్నవించడం విశేషం. విచారణ కమిషన్ అంశాన్ని కేసీఆర్ ఒక్క లేఖతో తేల్చేయడం గమనార్హం. అయితే జస్టిస్ నరసింహారెడ్డి 2020 సంవత్సరంలో హెసీయూ ఛాన్స్ లర్ గా, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్శిటీ భూములను ఆయన భార్య ఇందిర 311 గజాల భూమి ఆక్రమించారని గుర్తించి యూనివర్శిటీ సెక్యూరిటీ ఫిర్యాదు చేయగా అక్కడికి వెళ్లిన అధికారులకు అక్కడ అప్పటికే గోడ నిర్మించిన ఆనవాళ్లు కనిపించాయి. దాంతో ఆ అక్రమ ప్రహరీ గోడను ప్రభుత్వం కూల్చివేసింది. ఈ ఆక్రమణలను ప్రశ్నిస్తూ అప్పటి కాంగ్రెస్ నేతలు, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వీహెచ్, వంశీచంద్ రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు వెళ్లి కార్యకర్తలతో కలిసి ఆందోళన చేశారు. ఇప్పుడు అదే నరసింహారెడ్డిని విద్యుత్ పై విచారణ కమిషన్ చైర్మన్ గా నియమించడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి.

## శ్రీలంక-భారత్ ప్రతిపాదిత రోడ్డు మార్గం

- భూ అనుసంధానం సాధ్యాసాధ్యాలపై తుది దశకు అధ్యయనం
- శ్రీలంక దేశ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రకటన



కొలంబో: భారత్-శ్రీలంక మధ్య భూ అనుసంధానం ప్రతిపాదనపై ద్వీపదేశం కీలక ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై చేస్తోన్న అధ్యయనం తుది దశకు చేరుకుందని తెలిపింది. మన్నార్ జిల్లాలో జరుగుతోన్న అభివృాఎద్ధి పనులను పర్యవేక్షించిన ఆ దేశ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే.. ప్రతిపాదిత భూ మార్గం అధ్యయనంపై ప్రాథమిక అంశాలు ముగిశాయని, త్వరలోనే తుది దశ నివేదిక పూర్తవుతుందన్నారు.

ఇరుదేశాల మధ్య పవర్ గ్రిడ్ ప్రతిపాదనపైనా భారత విదేశాంగ మంత్రి జై శంకర్తో చర్చించే అవకాశం ఉందని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే వెల్లడించారు. వీటితోపాటు ట్రింకోమలీ జిల్లాలో పారిశ్రామిక జోన్ ఏర్పాటు, మన్నార్లో అదానీ గ్రూపునకు చెందిన విండ్ పవర్ ప్రాజెక్టుతో పాటు శ్రీలంకలో భారత్ చేపడుతోన్న అన్ని ప్రాజెక్టులపై చర్చించనున్నట్లు శ్రీలంక అధికారులు పేర్కొన్నారు. జూన్ 20న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శ్రీలంకలో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగశాఖ వెల్లడించింది. అయితే, దీనిపై భారత్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రకటన వస్తే మాత్రం.. ఆయనకు రెండోసారి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి విదేశీ పర్యటన కానుంది. ఇదిలాఉంటే, తమిళనాడు-శ్రీలంకను వేరు చేసే పాక్ జలసంధి ( ).. ఇరుదేశాల మత్స్యకారులు మత్స్యసంపద కోసం దీనిపైనే ఆధారపడుతుంటారు. ఈ క్రమంలో ఒకరి జలాల్లోకి మరొకరు అక్రమంగా చొరబడుతున్నారనే ఆరోపణలపై అరెస్టు అవుతుంటారు.

## విచారణ వ్యవస్థలను బెదిరించడం సరికాదు

### బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: విచారణ ఎదుర్కోలేక విచారణ అధికారులను తప్పుపట్టడం సరికాదని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ విచారణ కమిషన్ ఎదుట మాజీ సిఎం కేసిఆర్ హాజరు కాకుండా, అసలు కమిషన్ కు విచారణ జరిపే అర్హత లేదంటూ విమర్శించడాన్ని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా తప్పు పట్టారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, పవర్ ప్లాంట్ల ఏర్పాటు అంశాలపై కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిన కమిషన్ ముందు కేసీఆర్ హాజరై వివరణ ఇచ్చి ఉంటే ఆయనకే గౌరవంగా ఉండేదని, అసలు వివరణ ఇవ్వకుండా, విచారణ కమిషన్ నే విమర్శిస్తూ లేఖ రాయడం విచారణ వ్యవస్థలను అగౌరవపరచడమే అని, పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసిఆర్ తీరు అప్రజాస్వామికమని మహేశ్వర్ రెడ్డి ఆక్షేపించారు. అసలు తన పాలనలో విద్యుత్ రంగంలో తప్పులే జరగకపోతే కమిషన్ ముందు హాజరై వివరాలు చెప్పడానికి కేసిఆర్ కు భయం ఎందుకని ప్రశ్నించారు. ఏకంగా విచారణ కమిషన్ నే తప్పుపడుతూ మాజీ సిఎం కేసీఆర్ ఎదురుదాడి చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎందుకు స్పందించడం లేదనీ ప్రశ్నించారు. ప్రభుత్వం వేసిన కమిషన్ నే కెసిఆర్ తప్పు పడుతుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు. విద్యుత్ రంగంలో అక్రమాలపై సీబీఐ విచారణతో అసలు వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నా... రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మాజీ జడ్జీతో విచారణ కమిషన్ వేసిందో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు బయటకు రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరి తమ చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఇక ఈ విషయంలో మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి వాఖ్యలు సరికావన్నారు. కమిషన్, విచారణ వ్యవస్థలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పులు జరగనప్పుడు వాస్తవాలు కమిషన్ ముందు చెప్పడానికి భయం ఎందుకని ప్రశ్నించారు.

**మెదక్ ఘటనపై చర్యలు తీసుకోవాలి :** ఇక మెదక్ లో జరిగిన ఘటన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, పోలీసుల తీరు సరికాదని మహేశ్వర్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ప్రభుత్వ తీరు ఉందన్నారు. గోవధను అడ్డుకున్న వారిపై దాడులు చేయడం మంచిది కాదని, ఇంత జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్తున్న తమ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే రాజా సింగ్ ను, మమ్మల్ని అడ్డుకోవడం సరికాదని తెలిపారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# జగన్ చేసిన తప్పు రేవంత్ చేస్తున్నారా ?

- విజయాలు.. అపజయాలు సర్వ సాధారణం
- కక్ష్య సాధింపు చర్యలు దేనికి సంకేతం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఏ ప్రభుత్వం అయినా విజయాలూ ఉంటాయి అపజయాలు ఉంటాయి. ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో ఏమీ చేయలేదు అని ఎవరూ అనలేరు. కానీ విపక్షాలు మాత్రం చేయని వాటినే జనాల్లోకి తీసుకెళ్తారు. ప్రభుత్వం మంచి చేస్తే వారు ఎక్కడా చెప్పరు. ఎందుకంటే ప్రభుత్వానికి క్రెడిట్ వస్తుందని. దానిని ఇవ్వాలన్న ఉదారత వారికి ఎందుకు ఉంటుంది. గతంలో అయితే ఏమో కానీ వర్తమానంలో మాత్రం రాజకీయాలే పరమార్థం అయ్యాక విపక్షాలు ఒక వైపే చూస్తున్నాయి. అది సహజం కూడా. మరి ప్రభుత్వం చేసిన మంచిని ఎవరు చెప్పుకోవాలీ అంటే ప్రభుత్వ పెద్దలే అని అంటున్నారు. నోరు విప్పక ఇప్పటికి మూడు దశాబ్దాల క్రితం తమిళనాడు సీఎం జయలలిత ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలు అయింది. ఆమె విపక్షాలు చేసే విమర్శలకు సమాధానం చెప్పలేదు అని అంటారు. వారి విమర్శలకు జవాబు ఇస్తే విలువ పెంచినట్లు అవుతుందనే ఆమె అలా వ్యవహరించారు అని అంటారు. అదే తప్పుని చాలా ఏళ్ల తరువాత ఏపీలో జగన్ చేశారు. ఆయన ప్రభుత్వం చేసిన మంచిని చెప్పుకోలేకపోయారు.

తాము ఫలానా పని చేశామని జనాలకు చెప్పాలి. కానీ వైసీపీ అధినాయకత్వం ప్రజలకు కళ్ళ ముందు కనిపిస్తుంది కదా ఎందుకు చెప్పడం అని ఊరుకుంది. కానీ అది చివరకు బూమరాంగ్ అయింది. అంతే కాదు విపక్షాలు చేసే విమర్శలకు కూడా వైసీపీ నుంచి సమర్థంగా తిప్పి కొట్టే పరిస్థితి లేకుండా పోయింది. విపక్షాలకు జవాబు చెప్పడమేంటి అని అనుకున్నారో ఏమో కానీ ఎవరూ పెద్దగా రియాక్ట్ అయిన దాఖలాలు లేవు అని అంటున్నారు. దాని ఫలితం విపక్షాలు చెప్పింది జనాలు నమ్మారు. వారు గెలిచారు. జగన్ ఈ విషయంలో పడినది అపోహ అని తేలిపోయింది. ప్రజలు తనను గుర్తుంచుకుంటారు ఆదరిస్తారు తాము చేసిన కార్యక్రమాలే మాట్లాడుతాయని భావించడం వల్లనే జగన్ క్యాడర్ ని సైతం పట్టించుకోలేదు. అసలు వారిని యాక్టివ్ కూడా చేయలేదు. దాంతో ఫలితం తెలిసిందే కదా.

ఇక ఇవుడు తెలంగాణా వైపు చూస్తే అచ్చం రేవంత్ రెడ్డి కూడా జగన్ చేసిన తప్పులనే చేస్తున్నారా అని అంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు అవుతోంది. ఇంకా హనీమూన్ పీరియడ్ లోనే ఉంది అనుకోవాలి. కానీ అధికారం చేపట్టిన తరువాత రోజు నుంచే విమర్శల జడివాన తప్పడం లేదు. ప్రస్తుతం ఎవరూ ఎవరికీ టైం ఇవ్వడం లేదు. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయడం లేదు అని జనాల్లోకి వెళ్ళి విపక్షాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. మరి ఆరు నెలల పదవీ కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమీ చేయలేదా అన్న చర్చ వస్తోంది. కేవలం వంద రోజుల వ్యవధిలో మూడు పెద్ద పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలులోకి పెట్టింది. ఉచిత బస్సు ప్రయాణం అన్నది రేవంత్ వచ్చిన మరుసటి రోజు నుంచే అమలు అయింది. అలాగే మరో రెండు కీలక హామీలను నెరవేర్చారు. అయినా సరే విపక్షం గొడవ చేస్తోంది. దాని ప్రభావం జనాల మీద పడి వారు కూడా అంత హాపీగా లేరు అని అంటున్నారు. లేకపోతే రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల్లో ఎనిమిది సీట్ల కంటే ఎక్కువే సాధించేది అని అంటున్నారు కనీసంగా పది సీట్లు రావాల్సిన చోట చేసింది చెప్పుకోక పోవడం వల్లనే ఇలా జరుగుతోంది అని అంటున్నారు. వర్తమాన రాజకీయాల్లో చేసింది చెప్పుకోవాలి. ప్రచారం చాలా ఉండాలి. ఎందుకంటే ఇవుడు ఎవరి జీవితం వారిది ఎవరి స్మార్ట్ ఫోన్ వారిది అన్నట్లుగా ఉంది అందువల్ల వారి దాకా వెళ్లి విషయాన్ని చేరవేయకపోతే ఎంత చేసినా చేయనట్లే అనుకుంటారు. ఒకవేళ చేసినా కూడా ఇంకా తక్కువే అని భావిస్తారు. ఎప్పటికవుడు రాష్ట్ర పెద్ద ప్రజలకు తాము చేసింది ఫలానా పని అని చెప్పాలి. దాని కోసం ఎంత కష్టపడింది తెలియచేయాలి.

ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఎలా అమలు చేస్తోంది కూడా సవివరంగా తెలియచెప్పాలి. లేకపోతే ఈజీగా వచ్చిందని అనుకుని ఈజీగా జనాలు మరచిపోతారు. ఉచిత బస్సు ప్రయాణం తీసుకుంటే దానికి ప్రభుత్వం ఎంత డబ్బు తిరిగి ఆర్టీసీకి కడుతోందో ప్రభుత్వం జనాలకు చెప్పాలి. ప్రతీ సామాన్యుడు పర్సు నుంచి నెలకు రెండు వేల రూపాయలు బస్సు పాస్ లకు ఖర్చు కానీయకుండా చేసే క్రమంలో ప్రభుత్వం ఎంత భరిస్తోంది అన్నది చెబితేనే జనాలు అర్థం చేసుకుంటారు. లేకపోతే వారు ఏముందిలే అనుకుంటారు. ఏపీ విషయానికే వస్తే పథకాలు ఎన్నో చేశామని అభివృాఎద్ధి చేశామని వైసీపీ నేతలు ఇవుడు వల్లె వేస్తున్నారు. అదే వారు జనంలోకి వెళ్ళి చెప్పలేకపోవడం వల్లనే ఘోర ఓటమి ఎదురైంది అని అంటున్నారు ఈ ప్రభుత్వం అయిదేళ్ళూ ఏమీ చేయలేదు అని జనాలు అనుకోబట్టే 11 సీట్లు ఇచ్చారని అంటున్నారు. సో జగన్ చేసిన తప్పు రేవంత్ చేయకూడదంటే ఏపీని కేస్ స్టడీగా తీసుకోవాల్సిందే అని అంటున్నారు.

## నిరాశ్రయులకు దుస్తులు పంపిణీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ మహానగరంలో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు దుస్తులు అందించి ఆహారంగా అరటిపండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, నీళ్ల ప్యాకెట్స్ పంపిణి చేసాము, తమ అవసరాలను గుర్తించి దుస్తులు పంపిణి చేసినందుకు అనాథలు నిరాశ్రయులు స్కై ఫౌండేషన్ కు కృాఎతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవా సభ్యులు హరీష్ కుమార్, అఖిల్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు. తెలంగాణలో ఆగస్టు 1 నుంచి వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, స్థిరాస్తుల కొత్త రిజిస్ట్రేషన్ల ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను సవరించాలని ఇటీవలే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో విలువను అంచనా వేసేందుకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాచరణ ప్రారంభించింది. పాతవిలువను సవరించి కొత్త విలువను అమల్లోకి తెచ్చేందుకున్న పరిస్థితిపై అధ్యయనం చేపట్టనుంది. ఈనెల 18న అదనవు కలెక్టర్లు, ఆర్డీవోలతో స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు ప్రాథమిక సమావేశం నిర్వహించి కార్యక్రమం ప్రారంభించనున్నారు. దశల వారీగా పరిశీలన పూర్తి చేసి జులై 1న కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలను ఖరారు చేయనున్నారు.

అనంతరం పలు దశల్లో పరిశీలన పూర్తి చేసి తుది మార్కెట్ విలువలను ఖరారుచేస్తారు. మండల, జిల్లా స్థాయిలోని కమిటీల పరిశీలన తర్వాత ఆగస్టు నుంచి నూతన మార్కెట్ విలువలు అమలు చేసేలా స్టాంపులు-రిజిస్ట్రేషన్లశాఖ ఏర్పాట్లు చేస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా మార్కెట్ విలువల సవరణలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ జారీ చేసింది. క్షేత్రస్థాయిలో సవరించాల్సిన మార్కెట్ విలువలు వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఆ శాఖ కమిషనర్ నవీన్మిత్తల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వే-ల్యాండ్ రికార్డ్స్, పురపాలక శాఖ నుంచి సహకారం తీసుకోవాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విలువ సవరణలు చేయనున్నారు. జాతీయ, రాష్ట్రరహదారుల్లో ఉన్న గ్రామాలను గుర్తించనున్నారు.



# మత్తు పదార్థాలతో నేరాలు పెరుగుతున్నాయి

తెలంగాణ బ్యూరో్రపతినిధి: గంజాయి, డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కు పాదం మోవుతోందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం స్రృఎష్టించిన ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి, హత్య ఘటన స్థలాన్నిమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీకృఎష్ణ, ఎమ్మెల్యే విజయ రమణారావుతో కలిసి ఆదివారం పరిశీలించారు. అనంతరం బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్లో ఘటన స్థలాన్ని పరిశీలించి రామగుండం సీపీ శ్రీనివాస్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సంర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ఎక్కడో ఒక చోట ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. దీనికి కారణం గంజాయి, డ్రగ్స్ వాడకమేనని ఆమె తెలిపారు. మత్తుకు అలవాటు పడి వావి వరస అనే తేడా లేకుండా ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల మధ్య పడుకున్న చిన్నారిని ఎత్తుకెళ్లి లైంగికదాడి చేసి హత్య చేసిన ఘటన చాలా బాధాకరమన్నారు. ఈ ఘటన పై ప్రభుత్వం చాలా సీరియస్గా తీసుకుంది. రాత్ర వేళలో పోలీసులు గస్తీ పెంచాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## పరీక్షా పే కాదు..
# నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై మోడీ స్పందించాలి



తెలంగాణ బ్యూరో్రపతినిధిః కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఓవైవు బీహార్లో రూ.30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్పై ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోదీ సర్కార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రతిసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని.. కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు, లక్షలాదిమంది తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి రాసిన బహిరంగ లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావటం ఎన్నోరకాల అనుమానాలకు తావిస్తోందన్నారు. అందులోనూ ఒకే సెంటర్ నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే.. పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతోందని అన్నారు. ఒక్క మార్కు తేడాతోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయని, ఎంతోమంది అవకాశాలు కోల్పోతారని గుర్తుచేశారు. అలాంటిది.. ఇంత ఒకే సెంటర్లో ఇంతమంది విద్యార్థులకు పెద్దమొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. అలాగే ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించటం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు.. అసలు ఈ వ్యవహారం బయటకు రాగానే పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించాల్సిన కేంద్రం ప్రభుత్వం ఎందుకు ఈ అంశాన్ని ఇప్పటిదాకా పట్టించుకోలేదని నిలదీశారు. పైగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్ని ఫిర్యాదులు చేసిన కేంద్రం స్పందించలేదని, పలువురు ప్రముఖులు సుప్రీంకోర్టులో కేసు వేసినా ఒక్క వివరణ కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని కేటీఆర్ అన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంత వరకు కూడా కేంద్రం ఈ అంశాన్ని పట్టించుకోకపోవటం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చాలా చిత్రమైన సమాధానాలు చెప్పిందన్నారు. ఈ ఏడాది 1563 మందికి గ్రేస్ మార్కులు కలిపినట్లు చెబుతోందని, అసలు నీట్ లాంటి ఎగ్జామ్లకు గ్రేస్ మార్కులు కలిపే విధానమే లేదని, అయినప్పటికీ ఎందుకిలా చేశారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 1563 మంది విద్యార్థులకే ఎందుకు గ్రేస్ మార్కులు ఇచ్చారో. దానికి ఏ ప్రాతిపదికను తీసుకున్నారో స్పష్టం చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. +4, -1 విధానం ఉండే ఈ ఎగ్జామ్లో సాధ్యం కాని విధంగా కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావటం కూడా మొత్తం గ్రేస్ మార్కుల విధానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఈ మొత్తం అంశం వివాదం కావటంతో ఇప్పుడు ఎన్టీఏ 1563 మందికి విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చామని వాటిని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిందన్నారు. గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థులకు వాటిని తొలగించి మళ్లీ ఎగ్జామ్ రాయిస్తామని లేదంటే గ్రేస్ మార్కులు లేకుండా ఉన్న ర్యాకింగ్నే జత చేస్తామని పూటకో మాట మాట్లాడుతోందని మండిపడ్డారు.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను ప్రమాదంలోకి నెట్టి ఇప్పుడు వాస్తవాలు బయటకు రాకుండా నానాతంటాలు పడుతున్నారని మండిపడ్డారు. ఒక్క గ్రేస్ మార్కుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైందంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టంచేశారు. దీనికి బలం చేకూరే విధంగా గుజరాత్, బీహార్ లో పోలీసులు నీట్లో అవకతవకలు పాల్పడిన కొంతమందిని అరెస్ట్ చేశారని, వరుసగా బయటపడుతున్న వివాదస్పద వ్యవహారాల కారణంగా నీట్ ఎగ్జామ్ తీరుపై విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా నీట్ ఎగ్జామ్ను పెద్దసంఖ్యలో విద్యార్థులు రాశారని, నీట్ లో జరిగిన గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా తెలంగాణ విద్యార్థులు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు మన రాష్ట్ర ఎంపీలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, ఎంపీలు ఎన్డీఏ సర్కారుపై ఒత్తిడి తేవాలని కోరారు. ఇంత జరుగుతున్నా ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాల్సిన అవసరముంది. లక్షలాది విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించిన ఈ అంశంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వెంటనే ప్రధాని దీనిపై స్పందించి మొత్తం అవకతవకలకు బాధ్యులెవరన్నది దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.. నీట్ లో జరిగిన అవకతవకల కారణంగా నష్టపోయిన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా, వారికి న్యాయం చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇందులో ఎన్టీఏ పాత్ర పై అత్యున్నత దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని, పేపర్ లీకేజీలకు పాల్పడిన వారితోపాటు.. అక్రమంగా లబ్దిపొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యంత ప్రతిష్టాత్మక నీట్ ఎగ్జామ్ మాత్రమే కాదు దేశంలోని ఎన్నో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఎన్టీఏ ఆధ్వర్యంలోనే జరుగుతున్నందున తాజాగా బయటపడ్డ వివాదస్పద అంశాల కారణంగా దానిపై విద్యార్థులు నమ్మకం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందన్నారు.. నీట్ లో అక్రమాల కారణంగా కష్టపడి చదివిన మన విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగినా అసలు ఊరుకునే ప్రసక్తే లేదని, వారి తరవున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టంచేశారు.

# బీఆర్ఎస్-వైసీపీల పరిస్థితి ఏంటి?

- ఇటు కేసీఆర్. అటు జగన్
- క్యాడర్ విశ్వాసం చూరగొనేనా?



తెలంగాణ బ్యూరో్రపతినిధిః బీఆర్ఎస్ వైసీపీ రెండూ దొందుకు దొందు గానే ఉన్నాయని అంటున్నారు. ఈ రెండు పార్టీలకు వెలుగు అంతా గత వైభవంగా మారింది. అధికారానికి దూరమై కష్టాలకు చేరువ అయి అత్యంత సంక్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని అంటున్నారు. ఏ రాజకీయ పార్టీకి అయినా ఓటములు గెలుపులు సహజం. కానీ ప్రాంతీయ పార్టీలుగా ఉంటూ అపరిమితమైన అధికారాన్ని ఎంజాయ్ చేస్తూ అదే శాశ్వతం అని భ్రమించిన నేపథ్యంలోనే ఇవుడు రెండు పార్టీలు ఇబ్బందులు పడుతున్నాయని అంటున్నారు. బీఆర్ఎస్ ని తీసుకుంటే 2023 చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37 శాతం ఓటు షేర్ తెచ్చుకుంది. అలాగే 39 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. దాంతో మంచి ఫైట్ ఇచ్చారు అన్న భావన వ్యక్తం అయింది. గిర్రున అయిదారు నెలలు తిరిగేసరికల్లా అదే బీఆర్ఎస్ నేల చూవులు చూసింది. పార్లమెంట్ ఎన్నికల్లో అయితే ఒక్క సీటునూ గెలుచుకోకపోవడం ఆ పార్టీ హిస్టరీలోనే ఇదే ప్రథమం. అంతే కాదు బీజేపీ బీఆర్ఎస్ ప్లేస్ ఆక్రమించి కాంగ్రెస్ కి ఆల్టర్నేషన్ గా నిలిచింది. బీఆర్ఎస్ ఓటు షేర్ 20 శాతానికి పడిపోతే 35 శాతానికి పైగా ఓటు షేర్ తెచ్చుకుని బీజేపీ సత్తా చాటింది. ఈ నేపథ్యంలో ఎనిమిది మంది ఎంపీలతో తెలంగాణాలో కాంగ్రెస్ ని బీజేపీ ఢీ కొడుతోంది. కేంద్రంలో మరోసారి అధికారంలోకి రావడం కూడా బీజేపీ రాజకీయంగా పట్టు సాధించేందుకు అవకాశంగా మారింది. బీఆర్ఎస్ క్యాడర్ చూస్తే ఒక్కసారిగా వీక్ అయింది. కవిత జైలు జీవితం అలా నెలల తరబడి గడువుతోంది. ఏడు పదుల వయసులో ఉన్న కేసీఆర్ ఆరోగ్య సంబంధిత సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక కేటీఆర్ హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ ఇష్యూలో ఉన్నారని ప్రచారం అయితే సాగుతోంది. దీని మీద కాంగ్రెస్ నేతలు కూడా సీరియస్ గానే దృఎష్టి పెట్టారు. మొత్తానికి చూస్తే బీఆర్ఎస్ ప్రస్థానం అంతా ఇవుడు కలగా మారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది అని అంటున్నారు.

ఏపీలో వైసీపీ సీన్ చూసినా డిటో అన్నట్లుగానే ఉంది అని అంటున్నారు. 151 మంది ఎమ్మెల్యేలతో అప్రతిహతంగా అధికారం చలాయించిన వైసీపీకి తాజా ఎన్నికల ఫలితాలు బిగ్ షాక్ ని ఇచ్చాయి. ఏకంగా 11 సీట్లకు ఆ పార్టీ పడిపోయింది. వైసీపీకి మంచి క్యాడర్ ఉంది. కానీ దానిని పార్టీ అధినాయకత్వం నిర్లక్ష్యంతో పోగొట్టుకుంటోంది అని అంటున్నారు. ఓటు బ్యాంక్ కూడా ఒక్కసారిగా 50 శాతం నుంచి 40 శాతానికి పడిపోయింది. ఏపీలో రాజకీయ శూన్యత లేకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దూసుకుని వస్తున్నారు. ఆయన 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకుని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దాంతో ఏపీలో ఆల్టర్నేటివ్ గా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు అని అంటున్నారు. వైసీపీ క్యాడర్ లో విశ్వాసం పెంచుతూ వారిని దారికి తెచ్చుకోవాలంటే మాత్రం కచ్చితంగా ఇంతకు వేయింతలు కష్టపడాల్సి ఉంటుంది అని అంటున్నారు. అంతే కాదు క్యాడర్ ని మళ్లీ మొదటి నుంచి బిల్డప్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఒకవేళ క్యాడర్ సహకరించకపోతే తెలంగాణాలో బీఆర్ఎస్ అయినా ఏపీలో వైసీపీ అయినా ఎలాంటి పరిస్థితిని ఎదుర్కొంటాయన్నది పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఏ రాజకీయ పార్టీకి అయినా అధికారంలో ఉన్నవుడు క్యాడర్ కనబడదు, అదే విపక్షంలోకి వచ్చాక క్యాడర్ కావాలి. కానీ క్యాడర్ వారి మాట విని ఎంతకాలం కష్టపడతారు, తమకూ మేలు జరగాలని కోరుకుంటారు. వైసీపీలో కానీ బీఆర్ఎస్ లో కానీ క్యాడర్ అయితే విసిగి ఉన్నారని అంటున్నారు. బీజేపీ చాలా మటుకు బీఆర్ఎస్ ఓట్లను పార్లమెంట్ ఎన్నికల్లో లాగేసింది. ఏపీలో చూస్తే ప్రస్తుతానికి ఏ ఎన్నికలూ లేవు. కానీ మరో రెండేళ్లలో లోకల్ బాడీ ఎన్నికలు ఉన్నాయి. ఆ ఎన్నికల నాటికి కనుక వైసీపీ బలంగా వుంజుకోకపోతే మాత్రం క్యాడర్ తో పాటు లీడర్లు కూడా వేరే వైపు వెళ్తారు అని అంటున్నారు. ఇప్పుడు అధినేతలకు పరీక్షా సమయం. అటు కేసీఆర్ ఇటు జగన్ తమదైన పాత విధానాలకు స్వస్తి పలికి పూర్తి మార్పుతో కొత్తగా క్యాడర్ విశ్వాసం చూరగొనాలి. మరి అది జరుగుతుందా అంటే వేచి చూడాల్సిందే.

## విచారణ అధికారిని మార్చాలనే హక్కు కేసీఆర్‌కు ఉంది



తెలంగాణ బ్యూరో్రపతినిధిః విచారణ అధికారిని మార్చాలని కోరే హక్కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు ఉందన్నారు. కోర్టుల్లోనూ ఫలానా జడ్జి విచారణ జరుపొద్దని కోరే అవకాశం ఉందని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల అభిప్రాయాలకు అనుకూలంగా కమిషన్ అభిప్రాయం ఉందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ పట్ల వ్యతిరేక అభిప్రాయంతో నరసింహారెడ్డి ఉన్నారన్నారు. ఈఆర్సీ అనేది స్వతంత్ర కమిషన్. అది ఇచ్చిన తీర్పులపై ప్రభుత్వానికి విచారణ జరిపే అవకాశం ఉండదు. ఈ విషయం హైకోర్టు జడ్జిగా పనిచేసిన నరసింహారెడ్డికి తెలిసి ఉండాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఉద్ఘాటించారు. అయినా విచారణకు ఎలా ఒప్పుకున్నారు. కమిషన్ నియామకమే అసంబద్ధం. ఆ బాధ్యతల నుంచి ఆయన వెంటనే తప్పుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలతోనే మేము విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నాం. ఛతీస్గఢ్ ఒప్పందంలో ఆనాటి బీజేపీ సీఎం రమణ్ సింగ్ కూడా తప్పు చేశారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. ఛతీస్గఢ్ ప్రభుత్వ పెద్దలనూ విచారణకు పిలవాల్సింది. ప్రభుత్వ రంగ సంస్థలు.. ప్రభుత్వ పెద్దలకు లంచాలు ఇస్తాయా?. 2017తర్వాత చేపట్టే ప్రాజెక్టులకు సూపర్ క్రిటికల్ టెక్నాలజీ వాడాలని కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. కానీ అప్పటివరకు ఏ టెక్నాలజీ అయినా ఉపయోగించవచ్చని చెప్పింది. న్యాయాధికారిగా హోదాలో ఉన్న వ్యక్తి జాగ్రత్తగా మాట్లాడాలి. కేసీఆర్ మీద బురద చల్లడమే జస్టిస్ నరసింహారెడ్డి ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది అని జగదీశ్ రెడ్డి ఆరోపించారు.

# వ్యవస్థలను మార్చే శక్తి జర్నలిస్టులకే సాధ్యం

- జర్నలిస్టులకు అండగా ఐఎన్టియుసి ఫెడరేషన్
- జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, వైద్య సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం
- జర్నలిస్టులపై అక్రమ కేసులు సిగ్గు చేటు
- ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వ్యవస్థను మార్చే శక్తి కేవలం జర్నలిస్టుల కలనికే సాధ్యమని ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ కేసులు పెట్టిందని ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ అన్నారు. కార్మికుల బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర మినీ ఫంక్షన్ హాల్లో టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ లకు టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్ లు ఘన స్వాగతం పలికారు. శాలవాలతో సన్మానం చేసి మెమరండం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురవి శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాసే ప్రతి అక్షరం లక్షల మంది మెదళ్ళను కదిలిస్తుందని, నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్ట్ లకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్ట్ ల కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యంతో పాటు ఇంటిస్థలం, గృఎహాలు కల్పించలేదని ఆరోపించారు. ఐఎన్ టి యుసి ఫెడరేషన్ జర్నలిస్ట్ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య అందించడం కోసం, అలాగే వైద్యం అందే విధంగా ప్రభుత్వ దృఎష్టికి తీసుకెళ్తామని, ప్రతి జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అందించే అక్రిడిటేషన్ అందేవిధంగా కృఎషి చేసి, స్థలంతో పాటు ఇందిరమ్మ గృఎహాలు మంజూరి కోసం తమ సయశక్తులా ఐఎన్ టియుసి ఫెడరేషన్ కృఎషి చేస్తుందన్నారు. అన్నిరంగాల్లోని కార్మికులు ఐఎన్ టి యు సి సంఘం బలోపేతం కోసం కృఎషి చేయాలన్నారు. అందుకు సంఘం అండగా ఉంటుందన్నారు. జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే ఊరకునేదిలేదని కచ్చితంగా జర్నలిస్ట్ పక్షాన నిలబడుతుందని అన్నారు. సమస్యలు వస్తే సంఘం దృఎష్టికి తీసుకురావాలని కోరారు. ఐఎన్ టి యుసి నూతన కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధం చేశామన్నారు.

## తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందే : ఉత్తమ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణకు చట బద్ధమైన వాటా దక్కాల్సిందేనని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు. కృఎష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటాకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని, ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు సగం వాటా కోసం ప్రయత్నించాలని అధికారులకు వెల్లడించారు. శ్రీశైలం, సాగర్ కాంపోనెంట్లను కృఎష్ణా బోర్డుకు అప్పగించేది లేదన్నారు.

## రాష్ట్రంపై 40 వేల కోట్ల భారం: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్రపతినిధి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర, దక్షిణ తెలంగాణ అని కొత్త నాటకానికి తెర తీస్తున్నారని మండిపడ్డారు. రామగుండంలో కాదని దామర చర్లలో విద్యుత్ ప్లాంట్ పెడతారా...? అని ధ్వజమెత్తారు. అక్కడ నెలకొల్పడంతో బొగ్గు తరలింపు ఆర్థిక భారం కాదా అని నిలదీశారు. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడ్డారని మండిపడ్డారు. లేదంటే సోలార్ గురించి ఎందుకు ఆలోచించలేదని నిలదీశారు. గత పదేళ్ల హయాంలో కేసీఆర్ చేయని తప్పు లేదని.. ఇవే తప్పులు చైనాలో చేసి ఉంటే ఉరి తీసేవారని విమర్శించారు.

వివిధ ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ చేసిన ఆలోచిన తప్పయ్యిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు.. దాంతో రూ.40 వేల కోట్ల ఆర్థిక భారం పడిందని వివరించారు. దొంగే.. పోలీసులను బెదిరించినట్టు కేసీఆర్ తీరు ఉందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ ఏకపక్షంగా వాదిస్తున్నారని గుర్తుచేశారు. నరహింహా రెడ్డి నివేదిక ఏం ఇస్తారోననే భయం కేసీఆర్లో నెలకొందని పేర్కొన్నారు. అందుకే ఏకపక్షంగా వాదిస్తున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల గురించి కేసీఆర్కు తెలుసు అన్నారు. ఆ విషయంలో అరెస్ట్ అవుతానని కేసీఆర్ ముందే ఊహించారని.. అందుకే గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు.

# రాష్ట్రంలో పెరగనున్న మద్యం ధరలు?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో మద్యం ధరలు పెరగనున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మద్యం ధరలు పెంచుతారు. 2022 మార్చిలో లిక్కర్ రేట్లు పెంచారు. మళ్లీ ఈ ఏడాది మార్చిలోనే పెంచాల్సి ఉంది. కానీ ఎన్నికల కారణంగా ధరల పెంపు వాయిదా పడింది. ఇప్పుడు అన్ని బ్రాండ్ల మద్యంపై 20 నుంచి 25 శాతం వరకు ధరలు పెంచనున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ద్వారా ఏటా రూ.37 వేల కోట్ల ఆదాయం సమకూరుతోంది.

# ఎంపి మల్లు రవికి అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాగర్ కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ నాయకులు అభినందించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పటాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పటోళ్ల నాగిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ మల్లు రవి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. భవిష్యత్తులో మల్లు రవికి ఇంకా ఎన్నో మంచి పదవుల రావాలని తెలంగాణ రాష్ట్ర అభివృఎద్ధికి మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు కావాలని కోరారు. కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ కాంగ్రెస పార్టీ అద్యక్షులు అశోక్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డి, నాగేష్ ముదిరాజు సంతోష్ కుమార్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

### టి.ఎన్.జి.ఓ.స్.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా
## ఏకగ్రీవంగా డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఎన్నిక



సిటీబ్యూరో,మేజర్న్యూస్: టి.ఎన్.జి.ఓస్.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిగా డా.ఎస్. ముజీబ్ హుస్సేనీ (ముజీబ్) ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. నాంపల్లిలోగల టి.ఎన్.జి.ఓస్.కేంద్ర యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అన్ని జిల్లాల అధ్యక్ష,కార్యదర్శుల,కేంద్ర కార్యవర్గ సభ్యులతోకల్సి ప్రత్యేక సమావేశంలో ముజీబ్హుస్సేనీని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏన్నుకోవడం జరిగింది. అనంతరం డా.ఎస్. ముజీబ్హుస్సేనీ మాట్లాడుతూ తాను హైదరాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు వ్యవహారిస్తూ, నిరంతరం జిల్లా ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలపై, వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని,తనవంతు సేవలు అందిస్తున్నానని ఆయన చెప్పారు. ప్రతి ఏటా యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రీడల పోటీలు నిర్వహించి,వారిని ప్రోత్సహిస్తున్నట్లు,కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాలవారికి తనవంతు బాధ్యతగా యూనియన్ తరపున పలు సామాజీక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు.
ప్రతి నెలలో నాలుగు సార్లు రెడ్హిల్స్లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో అసద్ అన్వర్ మెమోరియల్ ఫౌండేషన్ తరపున రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి,కేంద్ర సంఘం తనను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవీకి ఏకగ్రీవంగా ఏన్నుకుందని,అందుకు తాను కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నగారికి, యూనియన్ రాష్ట్ర కార్యవర్గానికి, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులందరికి,పేరు,పేరున వారికి శిరస్సువంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తనమీద కేంద్ర సంఘం ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండ తన కర్తవ్యాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండ గత చాలా ఏళ్లుగా టి.ఎన్.జి.ఓ. ఉద్యోగులు ఏదుర్కొంటున్న పెండింగ్ సమస్యల సాధనకోసం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నగారితోపాటు,రాష్ట్ర కార్యవర్గం ప్రతినిధులతోకల్సి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానని ముజీబ్హుస్సేనీ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతాలు ,రాష్ట్ర కార్యదర్శులుగా రాగి శ్రీనివాస్,జ్ఞానేశ్వర్ సింగ్,గూడ ప్రభాకర్, షఫీ అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గీతా రాణిలు ఏన్నికయినట్లు, వారందరికి నియామక పత్రాలను అందజేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు.




**మహమ్మదీయుల పండుగల్లో బక్రీద్ పండుగ ఒకటి. ఈ పండుగకు ఈదుల్.. అజహా, ఈదుజ్జుహా, లేక బక్రీద్ అని కూడా అంటారు. ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్‌హేజ్‌లో బక్రీద్ పండుగను ముస్లింలు నేడు ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. మత సామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలచే బక్రీద్ సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రాలలో అన్ని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి. అయితే తాజా కరోనా పరిస్థితుల నేపథ్యంలో బక్రీద్ పండుగను సాదా సీదాగా జరుపుకోవాలని అటు వక్ఫ్ బోర్డులు, న్యాయస్థానాలు, ప్రభుత్వాలు, మత పెద్దలు ప్రజలకు సూచించాయి. జంతు వధ పెట్రేగితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో పేద ముస్లింలకు మాంసం, బట్టలు పంచి సోదరభావాన్ని చాటుకుని పండుగను జరుపుకోవాలని భావిస్తున్నారు.**

ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకొనే ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ ఒకటి. ఈ పండుగనే ఈద్ ఉల్ అద్హా అని కూడా పిలుస్తారు. ఈదుల్ జుహా అనేది మనిషి యొక్క త్యాగ నిరతిని చాటిచెప్పే పండుగ. ఈ పండుగనే బక్రీద్ అంటారు. బక్రీద్ అనే పేరు ఈ పండుగను ఎలా జరుపుకుంటారనేందుకు ఓ కథ ప్రచారంలో ఉంది. మహమ్మదీయుడు హజ్రత్ ఇబ్రహీం నిద్రిస్తున్న సమయంలో ఆయన కలలో అల్లా కనిపించి నీ కుమారుని నాకు బలి ఇవ్వమని కోరుతాడు. అల్లాహ్ ఆదేశంతో ఇబ్రహీం అనే ప్రవక్త తన ఏకైక కుమారుడిని సైతం బలి ఇవ్వడానికి సిద్ధపడతారు. నిద్ర నుంచి మేల్కొన్న ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌కు ఈ సంగతి తెలియజేయడంతో, దైవ భక్తుడైన ఇస్మాయిల్ తాను బలవడానికి సిద్ధమేనని చెబుతాడు. ఇక బలి ఇవ్వబోయే ముందు దేవుడు అతని త్యాగ నిరతికి సంతోషించిన అల్లాహ్.., ఆయన స్థానంలో ఒక గొర్రెను సృష్టించాడు. ఆనాడు ఇబ్రహీం దేవునికి గొర్రెను సమర్పించినందుకు గుర్తుగా ముస్లిం సోదరులు బక్రీద్ (బక్రా అనగా గొర్రె) పండుగను జరుపుకుంటున్నారు.

బక్రీద్ పండుగను పురస్కరించుకుని పండుగకు ముందురోజున మరణించిన వారి గోరీల వద్ద వారికి ఇష్టమైన దుస్తులు, ఆహార పదార్థాలను ఉంచుతారు. ఇలా ఉంచితే వారు స్వర్గం నుంచి వాటిని స్వీకరిస్తారని విశ్వసిస్తారు. ఈ పండుగ సందర్భంగా ధనికులు పొట్టేలు మాంసాన్ని పేదలందరికీ కుర్బానీ అనే పేరుతో పంచటం ఆనవాయితీ. బక్రీద్ సందర్భంగా గొర్రెను బలిచ్చి.. దాని మాంసాన్ని మూడు భాగాలు చేస్తారు. ఒక భాగం బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగువారికి ఇస్తారు. మరో భాగాన్ని పేదలకు, మిగిలిన భాగాలను తమ కుటుంబానికి కేటాయిస్తారు. మరీ ధనవంతులు బక్రీద్ సందర్భంగా ముస్లింలకు అతి పవిత్రమైన మక్కాను సందర్శిస్తారు.

### కరోనా సంక్షోభం నేపథ్యంలో

కరోనా సంక్షోభం నేపథ్యంలో ఈదుల్ అదా (బక్రీద్) పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని మసీదుల్లో రెండు విడతలుగా కేవలం 50 మందితో సామాజిక దూరం పాటిస్తూ నమాజ్ చేసేందుకు తెలంగాణ వక్ఫ్ బోర్డు అనుమతించింది. ఈ మేర తెలంగాణ వక్ఫ్ బోర్డు బక్రీద్ నిబంధనలను జారీ చేసింది. కరోనా ప్రబలకుండా నివారించేందుకు వీలుగా పండుగ సందర్భంగా ఈద్గాలలో నమాజ్ ను అనుమతించమని వక్ఫ్ బోర్డు ప్రకటించింది. ఎక్కువ మంది భక్తులు ఇళ్లలోనే ప్రార్థనలు చేసుకోవాలని బోర్డు సూచించింది. కాగా బక్రీద్ పండుగ సందర్భంగా మక్కా మసీదు, పబ్లిక్ గార్డెన్ లోని షాహి మసీదులను మూసివేయాలని వక్ఫ్ బోర్డు నిర్ణయించింది.

### వెలవెల బోతున్న మండీలు

బక్రీద్ పండుగ వచ్చిందంటే పొట్టేళ్ల వ్యా పారం కోట్లల్లో నడుస్తుంది. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి అమ్ముతుంటారు. ఈసారి మాత్రంకరోనా కారణంగా బిజినెస్ డల్ అయింది. మేకలు మండీల్లో వెలవెలబోతున్నాయి. ఓ వైపు హడావిడి లేకుండా బక్రీద్ జరుపుకోవాలని మత పెద్దలు పిలుపునివ్వగా, మరోవైపు ఖుర్బానీ ఇచ్చే వాళ్లు కూడా పెద్దగా ఇంట్రస్ట్ చూపడం లేదని వ్యాపారులు చెప్తున్నారు. బక్రీద్‌కు నెల ముందు నుంచే బీదర్, విదర్భ, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మేకలు, గొర్రెలను భారీగా తీసుకొస్తుంటారు. సిటీవ్యాప్తంగా 6 లక్షలకు పైగా పొట్టేళ్లుఅమ్ముడవుతాయని ఓ అంచనా. కానీ ఈ సారి ఆ స్థాయిలో అమ్మకాలు జరగటం లేదని ఒక్కో వ్యాపారి కనీసం 200 పొట్టేళ్లుఅమ్మాల్సి ఉండగా 30 నుంచి 50 వరకు కూడా అమ్మడం కూడా గగనమేనని చెప్పారు.

### ఖస్సీ మేకలు

బక్రీద్‌కు గొర్రె పొట్టేళ్లు, మేకపోతుల కంటే ఖస్సీ మేకల కు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఒక్కో ఖస్సీ మేక లేదా గొర్రె బరువును బట్టిరూ.25వేల నుంచి 50 వేల వరకు ఉంటుంది. 34 ఖస్సీలను అమ్మి నాలక్ష వరకు అదనంగా ఆదాయంవస్తుందని వ్యాపా రులు తెలిపారు. వాటిని బీదర్ నుంచి ప్రత్యేకం గా తెప్పించి అమ్ముతామని చెప్పారు.

### పోలీసుల నిఘా

నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించే వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పెడుతారు. ఇది ప్రతి యేడు బక్రీద్ సందర్భంగా జరుగు తుంది. ఇందుకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్లలో పనిచేస్తున్న పోలీసులు సమన్వ యంతో పనిచేస్తూ.. సమస్యలు రాకుండా చూస్తారు. హైదరాబాద్ సీపీ అంజనీకుమార్ ట్రై పోలీస్ కమిషనరేట్ల అధికారులతో వీడియో కన్ఫరెన్స్ మాట్లాడారు. బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన భద్రతాచర్యలు చేపట్టాలని సూచించారు.

### ఖుర్బానీకి బదులుగా

ఈసారి బక్రీద్‌ను సాదాసీదాగా జరుపుకోవాలని మత పెద్దలు సూచిస్తున్నారు. ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఖుర్బానీకి బదులుగా పేదలకు ఆర్థిక సాయం చేయాలని చెప్తున్నారు. ఇక ఓల్డ్‌సిటీలో మటన్ వ్యాపారులకు ఇప్పటికే కరోనా పరీక్షలు నిర్వహించగా, కేసుల తీవ్రతను బట్టి ఆయా ప్రాంతాల్లోని క్రయవిక్రయాలపై ప్రభావం ఉండనుంది.

### రెండవ దఫా ప్రార్థనలో...

అవసరాన్ని బట్టి రెండవ దఫా ప్రార్థనలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రార్థన కొరకు మసీదుకు వచ్చే ముస్లింలు ఎవరి ప్రార్థనా గ్రంధాన్ని (జానీ మాజ్) వారు వెంట తెచ్చుకోవాలని, వజు ఇంటివద్దనే నిర్వహిం చు కొని మసీదుకు రావాలని తెలంగాణ ప్రభుత్వం ఇమామ్లని కోరింది. మసీదు వద్ద అవసరమైన సానిటెజర్లు ఏర్పాటు చేయాల ని, ప్రార్థనకు వచ్చే వారు భౌతిక దూరం పాటిస్తూ ఎప్పటికప్పుడు సానిటెజర్ లేదా సబ్బుతో చేతులు శుభ్రపరుచుకునేలా చర్యలు తీసుకోవాలని, ఇమాంలు ప్రార్థనలు వీలెనంత త్వరగా ముగించాలని, చిన్న పిల్లలు, వయోధికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఇళ్ల వద్దనే ప్రార్థనలు చేసుకోవాలని, మసీదు ముందు కోవిడ్ జాగ్రత్తలు, మసీదులో ప్రార్థనలు చేయగలిగే గరిష్ట సంఖ్య తదితర విషయాలు ప్రదర్శిం చాలని, నమాజుకు ముందు లౌడ్ స్పీకర్ల ద్వారా తెలియ చేయాలని, కెపాసిటీకి మించి భక్తులను అను మతిం చరాదని సూచించింది. మండీవద్ద మేకలు / గొర్రెలు కొనటానికి గుమి కూడ రాద ని, యంత్రాంగం సూచించిన స్థలంలో నే మండీ లు ఏర్పాటు చేయాలని, జంతు వధ బహిరంగ ప్రదేశాలు, రోడ్లు, రహదారులపై నిషేధింప బడిందని, కబేళాలను నిర్ణిత సమయాలలో తెరి చేలా, ఆగస్టు ఒకటి, రెండు, మూడవ తేదీలో తెరిచి ఉంచాలని, జంతువులను కబేళాలలో మాత్రమే వధించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. బక్రీద్ సందర్భంగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ, చేతులను శుభ్రపరుచుకుంటూ, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని, మసీదువద్ద, కబేళాలవద్ద ముందు జాగ్రత్తలు తీసుకోవా లని విజ్ఞప్తి చేసింది

– సత్యగోపాల్, హైదరాబాద్

### ఎపిలో బక్రీద్ నిబంధనలు

ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా జరుపుకోనున్న ప్రత్యేక ప్రార్థనల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. ఈద్ ఉల్ –అదా (బక్రీద్ పండుగ) ప్రార్థనలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన సూచనల వివరాలు ఇలా ఉన్నాయి. బక్రీద్ పండుగ నమాజ్ చేసుకునేందుకు ఈద్గాహ్ మైదానంలో అనుమతి లేదు.

★ కోవిడ్ జాగ్రత్తలు నియమాలు మాస్క్ సానీటైజర్ వంటి వాటిని తప్పక అనుసరిస్తూ తమ తమ మస్జీద్ లలో 50 మంది జమాత్ కి మాత్రమే ఈద్ నమాజ్ చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

★ ఒక వేళ మస్జీద్ యొక్క ముసల్లి లు ఎక్కువగా ఉన్నచో రెండవ సారి మిగిలిన వారితో మస్జీద్ లో ఈద్ నమాజ్ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.


★ నమాజ్ కి అవసరమైన వజూ తమ ఇళ్ళల్లోనే చేసుకోవాలి, జానీమాజ్ వంటివి ఎవరికి వారు తెచ్చుకోవాలి.మనిషికి మనిషికి తప్పనిసరిగా 2 మీటర్లు (6 ఫీట్) డిస్టెన్స్ తప్పనిసరిగా పాటించాలి.

★ ఇమామ్ ఈద్ ఖుత్బా(ప్రసంగాన్ని) వీలైనంత త్వరగా ముగించాలి.

★ చిన్న పిల్లలు, 60 ఏళ్ళు దాటిన వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నమాజ్ ను తమ ఇళ్ళల్లోనే చేసుకోవాలి



### జంతు వధపై హైకోర్టు ఆదేశాలు



బక్రీద్ నేపథ్యంలో ఎవరైనా జంతువుల అక్రమవధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఒంటెల అక్రమ రవాణా, జంతు వధ నిరోధించాలన్న డాక్టర్ శశికళ పిల్పై ధర్మాసనం విచారణ జరిపింది. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జంతు వధ కేంద్రాలను తనిఖీ చేసినట్టు తెలిపిన ప్రభుత్వం... అక్రమ జంతు వధపై రెండు కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేసింది.జంతు వధ నిబంధనల ప్రకారమే జరగాలని హైకోర్టు సూచించింది. అంతేకాదు, జంతుమాంసం ద్వారా కూడా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, చైనాలో గబ్బిలాలు తినడం వల్లే కరోనా వచ్చిందన్న ప్రచారం కూడా ఉందని హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. వి విచారణ సందర్భంగా ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జంతువధ కేంద్రాలను తనిఖీ చేశామని చెప్పింది. మాంసం షాపులను తనిఖీ చేస్తున్నారా, లేదా అని హైకోర్టు జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నించింది. ఈ వివరాలన్నింటితో రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది కోర్టు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జంతువధ కేంద్రాలను తనిఖీ చేశామని వెల్లడించింది. దాంతో, మాంసం దుకాణాలను తనిఖీ చేస్తున్నారా అని హైకోర్టు జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నించింది. ఈ వివరాలన్నింటితో రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.



## మ్యాక్స్‌వెల్.. బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ

ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్వెల్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. ఐపీఎల్ 2024 సీజన్లో దారుణంగా విఫలమైన మ్యాక్స్వెల్..టీ20 ప్రపంచకప్ 2024లోనూ అదే తడబాటును కొనసాగిస్తున్నాడు. స్కాట్లాండ్తో ఆదివారం ఉదయం జరిగిన మ్యాచ్లో మ్యాక్స్వెల్ దారుణంగా విఫలమయ్యాడు. 8 బంతుల్లో ఓ సిక్సర్ సాయంతో 11 పరుగులే చేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మ్యాక్సీ బ్యాటింగ్ సందర్భంగా తెలుగు కామెంటేటర్, టీమిండియా మాజీ క్రికెటర్ వేణుగోపాల్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ అంటూ విమర్శలు గుప్పించాడు. మ్యాక్సీ విధ్వంసకర బ్యాటర్ అని, క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగలడని సహచర కామెంటేటర్ శశి ప్రశంసల జల్లు కురిపించాడు. అయితే ఈ వ్యాఖ్యలకు నివ్వెరపోయిన వేణుగోపాల్ అతనికి అంత సీన్ లేదంటూ చెప్పుకొచ్చాడు. చిన్న చితక జట్లపైనే అతను ప్రభావం చూపిస్తాడని, 10 మ్యాచ్లో ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడుతాడని, బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ అని చెప్పుకొచ్చాడు. ఆర్సీబీ ఫ్యాన్స్ అందరికి మ్యాక్స్వెల్ గురించి తెలుసన్నాడు. పదేళ్లుగా ఐపీఎల్లో ఇలానే విఫలమవుతున్నాడని చెప్పాడు. అంతలోనే మ్యాక్స్వెల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో కామ్ బాక్స్లో నవ్వులు పూసాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఈ మాటలు వింటే మ్యాక్స్వెల్ వాటర్ బాటిల్లో దూకి చనిపోతాడని నెటిజన్లు సెటైర్లు పేల్చుతున్నారు. ఐపీఎల్ 2024 సీజన్లో 10 మ్యాచ్లు ఆడిన గ్లేన్ మ్యాక్స్వెల్ 52 పరుగులే చేశాడు. మ్యాక్సీ వైఫల్యం ఆర్సీబీ కొంపముంచింది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్లో మ్యాక్సీవెల్ చెత్త షాట్తో గోల్డెన్ డక్గా వెనుదిరిగాడు.

# శతక్కొట్టిన స్మృతి మంధాన



టీమిండియా స్టార్ ఓపెనర్, మహిళా క్రికెటర్ స్మృతి మంధాన సెంచరీతో సత్తా చాటింది. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్లో బెంగళూరు వేదికగా ఆదివారం జరిగిన తొలి మ్యాచ్లో స్మృతి మంధాన 127 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్ సాయంతో 117 పరుగులు చేసింది. ఆమె శతకానికి తోడుగా దీప్తి శర్మ (48 బంతుల్లో 3 ఫోర్లతో 37 నాటౌట్), పూజా వస్త్రాకర్(42 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. సౌతాఫ్రికా బౌలర్లలో అయాబోంగా ఖాక(3/47) మూడు వికెట్లు తీయగా.. మసబట క్లాస్(2/51) రెండు వికెట్లు పడగొట్టాడు. అన్నేరీ డెర్క్సెన్, నోంకులెకో మ్లబా, షాంగేస్ తలో వికెట్ తీసారు. భారత టాప్-5 బ్యాటర్లు షెఫాలీ వర్మ(7), దయాలన్ హేమలత(12), హర్మన్ ప్రీత్ కౌర్(10), జెమీమా రోడ్రిగ్స్ (17), రిచా ఘోష్(3) దారుణంగా విఫలమవడంతో టీమిండియా 99 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో దీప్తి శర్మతో కలిసి స్మృతి మంధాన జట్టును ఆదుకుంది. ఆచితూచి ఆడిన మంధాన.. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించింది.

ఈ క్రమంలో 61 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న మంధాన.. అనంతరం అదే జోరును కొనసాగించింది. దీప్తి శర్మ ఔటైనా.. పూజా వస్త్రాకర్ సాయంతో 116 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. వన్డేల్లో స్మృతి మంధానకు ఇది 6వ సెంచరీ. ఏడో వికెట్కు 58 పరుగులు జోడించిన అనంతరం మంధాన క్యాచ్ ఔట్గా వెనుదిరగ్గా..



పూజా వస్త్రాకర్ జట్టు స్కోర్ను 260 పరుగుల మార్కు ధాటించింది.



న్యూజిల్యాండ్‌లో జరిగిన ఓషియానిక్ స్కేటింగ్ పోటీల్లో

## గోల్డ్ సాధించిన తెలుగు అమ్మాయి

- ప్రపంచ క్రీడా వేదికపై తళుక్కుమని మెరిసిన మరో తెలుగు తేజం
- మంగళగిరికి చెందిన మాత్రపు జెస్సీరాజ్ భారత్‌కు ప్రాతినిధ్యం

ప్రపంచ క్రీడా వేదికపై మరో తెలుగు తేజం తళుక్కుమని మెరిసింది. న్యూజిల్యాండ్లో గత రెండు రోజుల పాటు జరిగిన ప్రపంచ ఓషియానిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్క్ మంగళగిరికి చెందిన మాత్రపు జెస్సీరాజ్ భారత్కు ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. మూడేళ్ల పాటు తాను ఎంతో శ్రమించి కఠోరంగా శిక్షణ పొందిన ఇన్లైన్ స్కేటింగ్లో ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రదర్శన ఇచ్చి ప్రత్యర్థులు, క్రీడాభిమానుల ప్రశంసలు అందుకుంది. 13 ఏళ్ల వయసులోనే దేశంలోనే నెంబర్1 స్కేటర్గా గుర్తింపు తెచ్చుకున్న జెస్సీని రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇండియా స్కేట్) ఈ ప్రపంచ స్థాయి పోటీలకు పంపింది. జూన్ నెల 13 తేదీన న్యూజిల్యాండ్లోని టీఎస్బీ స్టేడియంలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. పసిఫిక్ కప్ ఆర్టిస్టిక్ ఓపెన్ ఇన్విటేషనల్ కాంపిటిషన్ పేరుతో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో భారత్తో పాటు ఆస్ట్రేలియా, బ్రెజిల్, చైనా, ఐర్లాండ్, జపాన్, న్యూజిల్యాండ్ దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

రెండు రౌండ్లలో జరిగిన ఈ పోటీల్లో భారత క్రీడాకారిణి జెస్సీ అత్యధికంగా 31.98 పాయింట్లు సాధించి ప్రపంచ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచ క్రీడా వేదికపై భారత జాతీయ పతకాన్ని ఉన్నత స్థానంలో నిలిపిన జెస్సీని ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి థామస్ చౌదరి, కోచ్ సింహాద్రి అభినందించారు. విజయవాడలోని ఎన్ఎస్ఎం స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న జెస్సీ 2021 నుంచి స్కేటింగ్ శిక్షణ తీసుకుంటుంది. ఇప్పటి వరకు ఆమె ప్రాతినిధ్యం వహించిన జాతీయ పోటీల్లో ఒక గోల్డ్, ఒక సిల్వర్, మూడు బ్రాంజ్, రాష్ట్ర పోటీల్లో రెండు గోల్డ్, నాలుగు సిల్వర్, రెండు బ్రాంజ్, జిల్లా స్థాయి పోటీల్లో నాలుగు గోల్డ్, ఎనిమిది సిల్వర్ మెడల్స్ సాధించింది. వీటిలో పాటు స్కూల్ లెవల్ అథ్లెటిక్స్ పోటీల్లో 13, డాన్స్ పోటీల్లో ఒకటి, క్విజ్ పోటీల్లో రెండు, పేయింటింగ్ పోటీల్లో ఒక మెడల్ను సాధించి పిన్న వయసులోనే బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు తెచ్చుకుంది.

## ఇంగ్లండ్ ఘన విజయం

### సూపర్ 8 ఆశలు సజీవం!



టీ20 ప్రపంచకప్ 2024లో తప్పక గెలవాల్సిన మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. గ్రూప్-బీలో భాగంగా శనివారం అర్ధరాత్రి జరిగిన మ్యాచ్లో ఇంగ్లండ్ డకవర్త్ లూయిస్ పద్దతిన 41 పరుగుల తేడాతో నమీబియాను ఓడించింది.వర్షం అంతరాయం కలిగించడంతో ఈ మ్యాచ్ను 10 ఓవర్లకు కుదించి ఆడించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లకు 125 పరుగులు చేసింది.

**చెలరేగిన బ్రూక్..** ఓపెనర్లు ఫిల్ సాల్ట్(11), జోస్ బట్లర్(0) విఫలమైనా.. జానీ బెయిర్ స్టో(18 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 31), హ్యారీ బ్రూక్(20 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 47 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగారు. మోయిన్ అలీ(6 బంతుల్లో 2 సిక్సలతో 16), లియామ్ లివింగ్ స్టోన్(4 బంతుల్లో 2 సిక్సలతో 13) మెరువులు మెరిపించారు. నమీబియా బౌలర్లలో రుబెన్ ట్రంప్లెమన్(2/31) రెండు వికెట్లు తీయగా.. డేవిడ్ వైస్(1/6), బెర్నార్డ్ స్కోల్జ్(1/24)తలో వికెట్ తీసారు.

అనంతరం నమీబియా నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లకు 84 పరుగులే చేసి ఓటమిపాలైంది. ఓపెనర్ మైకేల్ వాన్ లింగెన్(29 బంతుల్లో ఫోర్, 3 సిక్సలతో 33), డేవిడ్ వైసీ(12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలతో 27) రాణించినా ఫలితం లేకపోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, క్రిస్ జోర్డాన్ తలో వికెట్ తీసారు.

**టాప్-2లో ఇంగ్లండ్..** ఈ విజయంతో ఇంగ్లండ్ గ్రూప్-బీలో రెండో స్థానంలో నిలిచింది. నాలుగు మ్యాచ్లకు రెండింటిలో(నమీబియా, ఓమన్) గెలిచిన ఇంగ్లండ్.. ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. స్కాట్లాండ్తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది.

దాంతో 5 పాయింట్స్తో రెండో స్థానంలో నిలిచింది. మరోవైపు మూడింటికి మూడు గెలిచిన ఆస్ట్రేలియా గ్రూప్-బీ టాపర్గా నిలిచింది. స్కాట్లాండ్తో చివరి మ్యాచ్ ఆడుతోంది. ఈ మ్యాచ్లో స్కాట్లాండ్ విజయం సాధిస్తే ఇంగ్లండ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. ఆసీస్ గెలిస్తే మాత్రం ఇంగ్లండ్ సూపర్ 8కు అర్హత సాధిస్తోంది.

# జీతం పెంచండి

### ఎంప్లాయ్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ ఇవ్వండి ఒరాకిల్‌కు నెటిజన్ల రిక్వెస్ట్!



'సౌరభ్ నేత్రావల్కర్'.. ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో మారుమోగుతున్న పేరు. టీ20 ప్రపంచకప్ 2024లో సంచలన ప్రదర్శనతో ఆకట్టుకున్న ఈ భారత సంతతి అమెరికా పేసర్.. తమ జట్టు సూపర్ 8 చేరడంలో కీలక పాత్ర పోషించాడు. తన సూపర్బ్ బౌలింగ్తో పటిష్టమైన పాకిస్థాన్ను మట్టికరిపించాడు. భారత్తో జరిగిన మ్యాచ్లోనూ స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను పెవిలియన్ చేర్చాడు. భారత్కు చెందిన సౌరభ్ నరేశ్ నేత్రావల్కర్ వృత్తి రీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్. ముంబైకి చెందిన అతను 1991 అక్టోబర్ 16న జన్మించాడు. చిన్నప్పటి నుంచే క్రికెట్పై ఆసక్తిని పెంచుకున్న అతను ఈ ఆటనే కెరీర్గా ఎంచుకున్నాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ భారత్ అండర్-19 జట్టులో చోటు దక్కించుకున్నాడు.

అండర్ 19 ప్రపంచకప్ 2010లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ప్రస్తుత టీమిండియా స్టార్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్, సందీప్ శర్మలతో కలిసి సౌరభ్ ఆడాడు. ఆ టోర్నీ అనంతరం ముంబై తరఫున రంజీ క్రికెట్ కూడా ఆడాడు. తీవ్రమైన పోటీ కారణంగా అతనికి సరైన అవకాశాలు రాలేదు. దాంతో చదువుపై ఫోకస్ పెట్టిన అతను 23 ఏళ్ల వయసులో మాస్టర్స్ కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ కార్నెల్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్లో మాస్టర్స్ పూర్తి చేసి ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో జాబ్ సంపాదించాడు. అయినా ఆటపై ఇష్టాన్ని వదులుకోలేకపోయిన అతను.. అక్కడి స్థానిక టోర్నీలు ఆడి అమెరికా జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2019లో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన సౌరభ్.. యూఏఈతో తొలి మ్యాచ్ ఆడాడు. అమెరికాకు సారథ్యం కూడా వహించాడు. ఇప్పటి వరకు ఆ జట్టు తరఫున 48 వన్డేలు, 30 టీ20 మ్యాచ్లు ఆడాడు. ప్రస్తుతం అతను ఒరాకిల్ కంపెనీలో ఏఐ ఇంజనీర్గా పనిచేస్తున్నాడు. మ్యాచ్లు పూర్తయిన అనంతరం హోటల్ రూమ్లోకి వచ్చి సౌరభ్ తన వర్క్ పూర్తి చేస్తున్నాడని అతని సోదరి ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది. తాజాగా ఒరాకిల్ కంపెనీ సైతం తమ ఉద్యోగి ప్రతిభను కొనియాడుతూ ట్వీట్ చేసింది.

'మా ఏఐ ఇంజనీర్, క్రికెట్ స్టార్ సౌరభ్ నేత్రవల్కర్ ప్రదర్శన పట్ల గర్వంగా ఉంది. టీ20 ప్రపంచకప్ 2024లో సూపర్ 8 చేరి అమెరికా చరిత్ర సృష్టించింది.'అని ఒరాకిల్ సంస్థ ఎక్స్వేదికగా కొనియాడింది. ఈ ట్వీట్కు ధన్యవాదాలు తెలిపిన సౌరభ్ నేత్రవల్కర్.. ఇది ఆరంభం మాత్రమేనని, ఒకే జట్టు ఒకే లక్ష్యమని బదులిచ్చాడు. ఈ పోస్ట్పై భారత నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. సౌరభ్ నేత్రవల్కర్ జీతాన్ని 60 శాతం పెంచాలని ఒకరంటే.. టార్గెట్స్ ఏం ఇవ్వకుండా స్వేచ్ఛగా క్రికెట్ ఆడేలా అనుమతి ఇవ్వాలని మరొకరు కామెంట్ చేశారు. ఇక అతనికి లీవ్స్ పెంచాలని, వర్క్ ఇవ్వద్దని ఇంకొకరు రిక్వెస్ట్ చేశారు. ఎంప్లాయ్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ కూడా ఇవ్వాలని మరొకరు డిమాండ్ చేశారు.

## ఎన్ఎండిసీ తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2024 ఫైనల్స్ విజేతలు

### వేదాంత్ పటేల్ 0 అభిషేక షానన్



హైదరాబాద్ : ఎన్ఎండిసీతెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2024 ఆదివారం హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్లో కేటగిరీల వారీగా ఉత్కంఠభరితమైన ఫైనల్స్తో ఈరోజు విజయవంతంగా ముగిసింది. వేదాంత్ పటేల్ మరియు అభిషేక షానన్ పురుషులు మరియు మహిళల టైటిల్ను కైవసం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

**అండర్ 11 బాలికలు :** అరుణిమా చౌబే బిటి అక్షర మఖిజా: 12-10,16-14, 11-6
**అండర్ 11 బాలురు :** తనుజ్ రెడ్డి బిటి ఆరం ఆరంభన్ 11-6, 11-6,11-6
**అండర్ 13 బాలికలు :** ఆర్నా ద్వివేది బిటి షానయా రాయ్: 11-6, 11-6, 7-11, 11-7
**అండర్ 13 బాలురు :** అక్షత్ సింఘాల్ బిటి అద్విత్ 10-12, 11-6, 11-7, 19-17
**అండర్ 15 బాలురు :** శ్రేయాన్ష్ ఝూ బిటి జోయెల్ 11-4, 11-4, 11-5
**అండర్ 15 బాలికలు :** సాన్వీ కలంకీ బిటి అహానా సింగ్ 11-7, 11-8, 7-11, 11-1
**అండర్ 17 బాలురు :** వేదాంత్ బిటి ఇషాన్ 11-6, 11-7, 11-9
**అండర్ 17 బాలికలు :** సెహర్ బిటి దివా షా 11-9, 11-5, 13-11, 11-5
**అండర్ 19 బాలురు :** అవ్లోకిత్ బిటి మేయప్పన్ 11-2, 11-0, 11-7
స్త్రీలు.. అభిషేక షానన్ బిటి ఆరాధ్య పోర్వాల్ 11-7, 6-11, 11-9, 11-6
పురుషులు.. వేదాంత్ పటేల్ బిటి వైభవ్ చౌహాన్: 11-5, 12-10, 11-9

### తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2024 సెమీ ఫైనల్స్ ఎన్ఎడిసి

సెమీ-ఫైనల్ రౌండ్లోకి ప్రవేశించింది హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్లో అద్భుతమైన ఫైనల్స్కు చేరుకుంది.



**పురుషులు :** వేదాంత్ పటేల్ బిటి గుర్వీర్ సింగ్: 11-9, 11-3, 11-3. వైభవ్ చౌహాన్ బిటి వేదాంష్ కుష్వాహా: 11-8, 11-5, 9-11, 11-6 **స్త్రీలు :** ఆరాధ్య పోర్వాల్ బిటి దీపికా వి: 9-11, 7-11, 11-6, 12-10, 11-6. అభిషేక షానన్ బిటి ఆర్య ద్వివేది: 12-10, 11-3, 10-12, 13-11.
**అండర్ 11 బాలురు :** తనుజ్ రెడ్డి బిటి అరవ్ 11-4, 11-6,11-7 అరోన్ బిటి క్రిషవ్ మిట్టల్ 13-11,11-7,11-7
**అండర్ 11 బాలికలు :** అరుణిమా చౌబే బిటి ధృతి గంజి 11-8,11-8,10-12,13-11 అక్షర బిటి జెరూషా 11-5,11-2,11-3 **అండర్ 13 బాలురు :** అక్షత్ సింఘాల్ బిటి వివాన్ 11-8,11-0,11-7. అద్విత్ బిటి రిషబ్ 11-6,13-11,11-8 **13 ఏళ్లలోపు బాలికలు :** ఆర్నా ద్వివేది బిటి కియారా గడా 11-8,11-2,12-10. షానయా రాయ్ బిటి నందిక శ్రీ 11-7,12-10,3-11,12-10 **అండర్ 15 బాలురు :** జోయెల్ బిటి హర్షల్ రానా. 5-11, 11-3, 12-10, 3-11, 13-11 శ్రేయాన్ష్ బిటి ఆర్యమాన్ 11-8,13-11,11-4 **అండర్ 15 బాలికలు :** సాన్వి కలంకి బిటి వసుంధర 11-5, 11-9, 11-4. అహానా సింగ్ బిటి నిత్యశ్రీ 13-11,9-11, 11-5, 5-11, 16-14 **అండర్ 17 బాలురు :** వేదాంత్ బిటి వరుణ్ షా. 12-10,12-10,3-11,4-11,11-6. ఇషాన్ బిటి మెయ్యప్పన్ 9-11,4-11,12-10,11-6,11-6.**అండర్ 17 బాలికలు :** దివా షా బిటి అలీనా షా 11-6,11-8,11-6. సెహర్ బిటి ఈషా 10-12,4-11,11-8,11-8,11-

# కెనడాతో మ్యాచ్ రద్దు



టీ20 ప్రపంచకప్ 2024లో హ్యాట్రిక్ విజయాలతో సూపర్-8కు అర్హత సాధించిన టీమిండియా.. అదే జోరులో లీగ్ దశను ముగించాలనుకుంది. కానీ కెనడాతో శనివారం జరగాల్సిన ఆఖరి లీగ్ మ్యాచ్ వర్షం కారణంగా బంతి పడకుండానే రద్దయ్యింది. భారీ వర్షంతో మైదానం మొత్తం చిత్తడిగా మారడంతో పలు మార్లు గ్రౌండ్ను పరిశీలించిన అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ లభించగా.. గ్రూప్-ఏ టాపర్గా టీమిండియా సూపర్-8లోకి అడుగుపెట్టింది. గ్రూప్ బీ రన్నరప్గా ఆతిథ్య అమెరికా టోర్నీలో ముందడుగు వేసింది. అయితే కెనడాతో జరగాల్సిన మ్యాచ్ రద్దవ్వడం టీమిండియాకు కలిసొచ్చే అంశమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. టీ20 ప్రపంచకప్లో టీమిండియా ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినప్పుడు విజేతగా నిలిచిందని గుర్తు చేస్తున్నారు. మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలోని టీమిండియా 2007 టీ20 ప్రపంచకప్లో విజేతగా నిలిచింది. అప్పటి నుంచి టీమిండియా మరో టైటిల్ అందుకోలేదు. 2007 టీ20 ప్రపంచకప్ సంబంధించిన చాలా విషయాలు.. తాజా టోర్నీలో రిపీట్ అయ్యాయని, ఈసారి కూడా భారత్తే విజయమని కామెంట్ చేస్తున్నారు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్లో స్కాట్లాండ్తో జరగాల్సిన భారత మ్యాచ్ వర్షం కారణంగా బంతి పడకుండానే రద్దయ్యింది. అంతేకాకుండా 2007 టీ20 ప్రపంచకప్లో శ్రీశాంత్ రూపంలో కేరళ ఆటగాడున్నాడని, తాజా టోర్నీలో సంజూ శాంసన్ భాగమయ్యాడని ఫ్యాన్స్ గుర్తు చేస్తున్నారు. అప్పుడు, ఇప్పుడు ఆతిథ్య దేశం తొలి మ్యాచ్లో విజయం సాధించాయి. పాకిస్థాన్ టై అయిన తర్వాత ఆ జట్టు ఓటమిపాలైంది. ఆతిథ్య దేశంపై భారత లెఫ్టార్మ్ పేసర్లు 4 వికెట్ల ఘనతను అందుకున్నారు. అప్పుడు జహీర్ ఖాన్ అయితే ఇప్పుడు అర్ష్దీప్ సింగ్ ఈ ఫీట్ సాధించారు. రెండు సందర్భాల్లో భారత్.. పాకిస్థాన్ను డిఫెండింగ్లోనే ఓడించింది. అనామక జట్టుతో భారత మ్యాచ్లు రద్దయ్యాయి. అన్నింటికి మించీ అప్పుడు ఇప్పుడు వన్డే, టెస్ట్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా జట్టే. సూపర్ 8లో టీమిండియాకు గట్టి పోటీనే లేదు. అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాతో భారత్ తలపడాల్సి ఉంది. ఈ గ్రూప్లో ఆస్ట్రేలియాను ఓడిస్తే సునాయసంగా సెమీస్ చేరుతోంది.

**టీ20 వరల్డ్ కప్ సూపర్-8లో భారత్ షెడ్యూల్ :** జూన్ 20: భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్- బార్బడోస్ (రాత్రి 8 గంటలకు) జూన్ 22: భారత్ వర్సెస్ బంగ్లాదేశ్- ఆంటిగ్వా (రాత్రి 8 గంటలకు) జూన్ 24: భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా- లూసియా (రాత్రి 8 గంటలకు)

# ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ పోస్టర్ లాంచ్




విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి . తారకరామారావు గారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన కళాకారులకు కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స 29 జూన్ 2024, హైదరాబాద్ హోటల్ దసపల్లాలో నందు అవార్డుల ప్రధానోత్సవం అతిరథమహారథుల సమక్షంలో జరుగును. కళావేదిక ఆర్.వి..రమణ మూర్తి గారు, రాఘవి మీడియా ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహింపబడును . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు పోస్టర్ లాంచ్ చేసారు . కావున ఈ నెల 29 న సినీ ప్రముఖులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందింగా విన్నపం.

# మామ పవన్ కల్యాణ్‌కి సాయిధరమ్ కానుక

పవన్ కళ్యాణ్ మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ఐకానిక్ స్టార్ వార్స్ లెగో మిలీనియం ఫాల్కన్ను బహుమతిగా ఇచ్చారు నటుడు-రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ ఇటీవలి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో అఖండ విజయం సాధించి వంద శాతం విజేతగా నిరూపించుకుని ఉప ముఖ్యమంత్రిగా ప్రతిష్టాత్మకమైన పదవిని చేపట్టిన సంగతి తెలిసిందే. సీఎంగా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ ప్రమాణ స్వీకారాలు చేసారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి సతీమణి శ్రీమతి సురేఖ.. కోడలు ఉపాసన కలిసి విలాసవంతమైన మాంట్బ్లాంక్ పెన్నును జనసేనాని పవన్కి బహుకరించారు. దీని విలువ రూ. 2.5 లక్షలు. పవన్ పై వదినమ్మ ప్రేమాభిమానాలు ప్రజల హృదయాలను తాకాయి. పవన్ కళ్యాణ్ మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ఐకానిక్ స్టార్ వార్స్ లెగో మిలీనియం ఫాల్కన్ను బహుమతిగా ఇచ్చారు. దీని విలువ రూ. 1.2 లక్షలు. హృదయాన్ని కదిలించే ఒక అందమైన నోట్ రాసిన సాయి ధరమ్ తేజ్ తన ప్రేమను ఇలా వ్యక్తపరిచాడు. నా ప్రియమైన జేడీ మాస్టర్ డిప్యూటీ సీఎంకు..నాకు స్టార్ వార్స్ అండ్ లెగోను పరిచయం చేసిన వ్యక్తి. ఇప్పుడు చివరగా నా చిన్ననాటి రోజులను తిరిగి పొందేందుకు మామలోని చిన్నారి కోసం బహుమతిని ఇచ్చే అవకాశం నాకు లభించింది" అని లేఖలో రాసారు.




# బహిష్కరణ.. మోషన్ పోస్టర్



యాభైకి పైగా చిత్రాల్లో ఎన్నో హీరోయిన్గా, ప్రధాన పాత్రల్లో మెప్పించిన నటి అంజలి. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో జీ 5, ఫిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ బహిష్కరణ. ముఖేష్ ప్రజాపతి ఈ సిరీస్ను తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్లో రూపొందుతోన్న ఈ సిరీస్లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఆదివారం అంజలి పుట్టినరోజు. ఈ సందర్భంగా బహిష్కరణ మోషన్ పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. మోషన్ పోస్టర్ను గమనిస్తే.. అంజలి చేతిలో వేట కొడవలి పట్టుకుని కోపంగా కూర్చుంది.. ఆమె పక్కన్న ఓ చెక్క కుర్చీ మంటల్లో కాలిపోతుంది. మరోసారి అంజలి మరో విలక్షణమైన పాత్రలో ఇన్టెన్స్ క్యారెక్టర్తో బహిష్కరణ వెబ్ సిరీస్లో మెప్పించనుందని తెలుస్తోంది. అంజలి ప్రధాన పాత్రలో నటిస్తోన్నఈ సిరీస్లో రవీంద్ర విజయ్, శ్రీతేజ్, అనన్య నాగళ్ల, షణ్ముక్, చైతన్య సాగిరాజు, మహ్మద్ బాషా, బేబీ చైత్ర ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. ఫిక్సల్ పిక్చర్స్ బ్యానర్పై ప్రశాంతి మలిశెట్టి నిర్మిస్తోన్న బహిష్కరణ సిరీస్ త్వరలోనే జీ 5 ద్వారా ప్రేక్షకులను మెప్పించనుంది.

# నిమ్మకూరు మాస్టారుకు మంత్రి పొన్నం ప్రభాకర్ క్లాప్

ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ చంద్ర మనవడు 'శ్యామ్ సెల్వన్'ను హీరోగా పరిచయం చేస్తూ... నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ టైటిల్ పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం నిమ్మకూరు మాస్టారు. జె.ఎమ్.సినీ ఫ్యాక్టరీ పతాకంపై యువ నిర్మాత జె.ఎమ్.ప్రదీప్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అముదేశ్వర్ దర్శకుడు. మాధవపెద్ది సురేష్ చంద్ర సంగీత సారధ్యం వహిస్తున్న ఈ చిత్రంలోని అన్ని పాటలకు ప్రముఖ కవి - గీత రచయిత జొన్నవిత్తుల సాహిత్యం సమకూరుస్తున్నారు!!



ఈ చిత్రం ప్రారంభోత్సవం అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా జరిగింది. రాజేంద్ర ప్రసాద్ సహా యూనిట్ సభ్యులందరూ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రవాణ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్.. హీరో శ్యామ్ సెల్వన్ పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు!!

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ చంద్ర, గీత రచయిత జొన్నవిత్తుల, చిత్ర కథానాయకుడు శ్యామ్ సెల్వన్, నిర్మాత జె.ఎమ్.ప్రదీప్, దర్శకుడు అముదేశ్వర్ పాల్గొని చిత్ర విశేషాలు వెల్లడించారు!!

తమ కుటుంబం నుంచి ఐదో తరం వాడైన తన మనవడు శ్యామ్ సెల్వన్ హీరోగా పరిచయం అవుతుండడం గర్వంగా ఉందన్నారు మాధవపెద్ది సురేష్ చంద్ర. ఒక గొప్ప ఉదాత్తమైన కథాంశంతో రూపొందుతున్న రూపొందుతున్న నిమ్మకూరు మాస్టారు జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఈ చిత్రంలో సంగీతానికి చాలా ప్రాధాన్యత ఉందని పేర్కొన్న జొన్నవిత్తుల... ఇందులో పాటలన్నీ అద్భుతంగా ఉంటాయని, ముఖ్యంగా ఒక పాట చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రకటించారు. మాధవపెద్ది ఇప్పటివరకు చేసిన సినిమాలు, కూర్చిన పాటలు ఒకెత్తు... మనవడి పరిచయ చిత్రమైన నిమ్మకూరు మాస్టారు ఒకెత్తు కానుందని జొన్నవిత్తుల అన్నారు!!

రాజేంద్ర ప్రసాద్ వంటి లెజెండ్ తో స్క్రీన్ షేర్ చేసుకోనుండడం ఎంతో ఉద్వేగంగా ఉందని హీరో శ్యామ్ సెల్వన్ అన్నారు. మాధవపెద్ది, జొన్నవిత్తుల, రాజేంద్ర ప్రసాద్ వంటి లెజెండ్స్ తో నిమ్మకూరు మాస్టారు వంటి గొప్ప చిత్రాన్ని నిర్మించే అవకాశం లభించడం అదృష్టంగా, గౌరవంగా భావిస్తున్నానని నిర్మాత జె.ఎమ్.ప్రదీప్ పేర్కొన్నారు. తమిళంలో శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ప్రభు - కమల్ హాసన్ లతో ఓ సూపర్ హిట్ చిత్రానికి దర్శకత్వం వహించిన తనకు... నిమ్మకూరు మాస్టారు వంటి చిత్రంతో తెలుగులో ప్రవేశించే అవకాశం లభించడం గర్వంగా ఉందని అముదేశ్వర్ తెలిపారు, ఈనెల 25 నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని, రాజమండ్రిలో ఒక షెడ్యూల్ చేస్తున్నామని వివరించారు!!

# చౌకీదార్‌గా దియా ఫేమ్ పృథ్వీ అంబర్

దియా ఫేమ్ పృథ్వీ అంబర్, రథావర దర్శకుడు చంద్రశేఖర్ బండియప్ప కాంబినేషన్లో తెరకెక్కుతున్న న్యూ మూవీకి చౌకీదార్ అనే టైటిల్ పెట్టారు. పృథ్వీ ఇప్పుడు చౌకీదార్గా నటిస్తున్నారు. చౌకీదార్ అనే టైటిల్ను ఎర్ర అక్షరాలతో యూనిట్ రిలీజ్ చేసింది. రోరింగ్ స్టార్ శ్రీమురళి, చంద్రశేఖర్ బండియప్ప 6వ అటెంప్ట్ కి సపోర్ట్ చేస్తూ, టీమ్ మొత్తానికి అభినందనలు తెలుపుతూ చౌకీదార్ టైటిల్ను అనౌన్స్ చేశారు. చౌకీదార్ మల్టీ లింగ్వల్ మూవీ. కన్నడతో పాటు పలు ఇతర భాషల్లో రూపొందుతోంది.చౌకీదార్'అనే టైటిల్ను బట్టి ఇది మాస్ మూవీ అని అనుకోకండి. నిజానికి ఇది ఫ్యామిలీ ఎంటర్టైనర్. చంద్రశేఖర్ బండియప్ప తన ప్రతి సినిమాలోనూ సరికొత్త కథతో అలరిస్తారు: 'అనే పాటకి'లో కామెడీ, 'రథావర'లో కల్ట్ థీమ్స్, 'తారకాసుర'లో యూనిక్ కథాంశం, 'రెడ్ కాలర్'లో క్రైమ్ థ్రిల్లర్, 'కౌస్తి'లో కోస్టల్ డ్రామా. పృథ్వీ, చంద్రశేఖర్ బండియప్ప సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని విద్యా శేఖర్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై కల్లహల్లి చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సచిన్ బస్రూర్ సంగీతం అందిస్తుండగా, వి.నాగేంద్రప్రసాద్, ప్రమోద్ మరవంటే లిరిక్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మిగిలిన నటీనటులు, సాంకేతిక సిబ్బందిని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు అనే పాటకితో శాండల్వుడ్లోకి అడుగుపెట్టిన చంద్రశేఖర్ బండియప్ప ఆ తర్వాత రథావర సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ విజయాల తరువాత, బాలీవుడ్లోకి అడుగుపెట్టాడు. కన్నడ కిషోర్ నటించిన యాక్షన్ ఫిల్మ్ రెడ్ కాలర్కి దర్శకత్వం వహించాడు. ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసిన తర్వాత, గురుదత్ గనిగ దర్శకత్వం వహించిన కరావళికి కథ రాశారు.



# మార్కో ఫస్ట్ లుక్



జనతా గ్యారేజ్, భాగమతి, ఖిలాడీ యశోద, మాలికాపురం వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ఇప్పుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మార్కో . మైఖేల్, ది గ్రేట్ ఫాదర్ సినిమాల ఫేమ్ హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ జానర్లో రానున్న ఈ మూవీ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన మోషన్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. 2024లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ హై బడ్జెట్ యాక్షన్ మూవీని క్యూబ్స్ ఎంటర్టైనర్ బ్యానర్పై షరీఫ్ మహ్మద్ అబ్దుల్ గదాఫ్ నిర్మిస్తుండగా.. ప్రేమమ్ సినిమా హీరో నివిన్ పాలీ ఈ మూవీలో కీ రోల్ ప్లే చేస్తున్నారు. కెజిఎఫ్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బర్సూర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. లేటెస్ట్ గా విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ కు మంచి ఆదరణ లభిస్తోంది. రక్తపు మరకలతో సీరియస్ లుక్ లో కత్తి ని పట్టుకొని ఉన్ని ముకుందన్ లుక్ టెర్రిఫిక్ గా ఉంది.

# మెట్రో రెట్రో ఈవెంట్‌లో మాస్ కా దాస్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మెట్రో రెట అనే నోబుల్ కాజ్ ఈవెంట్కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం నోబుల్ కాజ్ ఆర్గాన్ డొనేషన్ కు సపోర్ట్ చేయడానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వక్ సేన్ తన ఆర్గాన్స్ ని డొనేట్ చేస్తున్నట్లు ప్రకటించి చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. ఆర్గాన్ డొనేషన్ పై అవగాహన కల్పిస్తూ ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న విశ్వక్ పై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొవాలని, తద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడాలని కోరారు విశ్వక్. విశ్వన్సేన్తో బ్లాక్బస్టర్ హిట్ని తీసిన దర్శకుడు శైలేష్ కొలను కూడా ఈ ఈవెంట్ కు హాజరయ్యారు. ఫిల్మ్ ఫ్రంట్లో, విశ్వక్ సేన్ యూనిక్ సబ్జెక్ట్స్ ని ఎంచుకుంటున్నారు. ఇటివలే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తో అలరించిన విశ్వక్, మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మెకానిక్ రాకీ'తో రాబోతున్నారు.




# మలయాళ సీమలో సమంతా ఎంట్రీ



ఈమధ్య సినిమాల్లో కనిపించడం బొత్తిగా తగ్గించేసిన సమంతకు ఆఫర్లు వస్తున్నాయి కానీ తనే ఒకపట్టాన ఒప్పుకోవడం లేదని ఫిలిం నగర్ టాక్. కథ నచ్చకో లేక కాంబో సరిపోకో ఏదైతేనేం చివరికి స్వంతంగా ప్రొడక్షన్ పెట్టేసి మా ఇంటి బంగారంతో రీ ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. చిన్న ప్రీ లుక్ పోస్టర్ లాంటిది ఆ మధ్య వదిలారు కానీ అంతకు మించి డీటెయిల్స్ ఇప్పటిదాకా బయట పెట్టలేదు. వరుణ్ ధావన్ తో చేసిన సిటాడెల్ హానీ బన్నీ వెబ్ సిరీస్ ఎదురు చూసే కొద్దీ ఆలస్యమవుతూనే ఉంది. సరైన సీజన్ చూసి ఈ ఏడాదిలోనే స్ట్రీమింగ్ చేయాలనీ అమెజాన్ ప్రైమ్ ప్లాన్ చేసుకుంటోంది. ఇదిలా ఉండగా సమంతా మలయాళం ఎంట్రీకి రంగం సిద్ధమై నట్టు టాక్. కేరళ మెగాస్టార్ మమ్ముట్టి హీరోగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో రూపొందబోయే యాక్షన్ థ్రిల్లర్ కి తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ జంట గతంలో ఒక కమర్షియల్ యాడ్ చేసింది కానీ తెరమీద కనిపించడం ఇదే మొదటిసారి.

# నవ్విస్తూ, భయపెట్టిన ఓ మాంచి ఘోస్ట్



వెన్నెల కిషోర్, నందితా శ్వేత ప్రధాన పాత్రల్లో నటించిన హారర్, కామెడీ ఎంటర్టైనర్ (ఓ మంచి ఘోస్ట్). మార్క్ సెట్ నెట్వర్క్స్ బ్యానర్ మీద డా.అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ చిత్రానికి శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. ఈ క్రమంలోనే కొద్దిసేపటి క్రితం థియేట్రికల్ ట్రైలర్ను చిత్రయూనిట్ విడుదల చేసింది

ఈ బంగ్లాలో ఒక అమ్మాయిని చంపేశారు.. ఆ అమ్మాయే దెయ్యంగా మారి అందరినీ చంపేస్తోందని కథలుకథలుగా చెప్పుకుంటున్నారు అనే డైలాగ్తో ట్రైలర్ ఆరంభమైంది. అందరి సమస్యలు వేరే అయినా వాటికి పరిష్కారం మాత్రం డబ్బు.. అని ఓ గ్యాంగ్ పిశాచీపురంలోకి ఎంటర్ అవ్వడంతో ట్రైలర్లో ఫన్ ఎలిమెంట్స్ స్టార్ట్ అయ్యాయి. 'ఇప్పటి వరకు ఆటాడితే ఎలా ఉంటుందో చూశారు.. ఇప్పుడు వేటాడితే ఎలా ఉంటుందో చూపిద్దాం..' అంటూ అసలైన హారర్ బొమ్మని చూపించారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఎంతలా నవ్విస్తారో.. అంతలా భయపెట్టించేలా ఉన్నారు. ట్రైలర్ చూసిన తరువాత అందరికీ ఓ విషయం అర్థం అవుతుంది. ఈ సినిమాలో కామెడీ, సూపర్ నేచురల్, హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ ఉన్నాయని తెలుస్తుంది. ట్రైలర్ నవ్వించడమే కాదు భయపెట్టేసేలా ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.